వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, డిసెంబరు 22, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

ఏప్రిల్ 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు రిజిస్ట్రేషన్

మే 18న పరీక్ష.. జూన్ 2న ఫలితాలు

జూన్ 5న ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టు

హైదరాబాద్: జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన వారు వచ్చే ఏప్రిల్ 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్-2025కు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 2న ఫలితాలు విడుదల చేస్తారు. ఈ మేరకు ఐఐటీ కాన్పూర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ఐఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. మెయిన్‌లో కనీస స్కోర్ సాధించిన 2.50 లక్షల మంది మాత్రమే ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, అమ్మాయిలు రూ.1600, ఇతరులు రూ.3,200 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. మే 11 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 23 ఐఐటీల్లో ప్రస్తుత విద్యా సంవత్సరం 17,695 బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్) సీట్లు అందుబాటులో ఉన్నాయి. వచ్చే విద్యా సంవత్సరం(2025-26) మరికొన్ని సీట్లు పెరిగే అవకాశముంది.

సామాన్యుల్ని కష్టపెడితే ఎవర్నీ వదలం

అసెంబ్లీ వేదికగా సినీ ప్రముఖులకు సీఎం స్పష్టత

బాలుడిని పరామర్శించకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని వ్యాఖ్య

అరెస్టు వేళ పోలీసులతో హీరో దురుసుగా ప్రవర్తించారని వెల్లడి

హైదరాబాద్: సినీ ప్రముఖులు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, అదే సమయంలో మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరముందని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించడం తమ ప్రభుత్వ విధానమని.. అయితే, సామాన్యుల ప్రాణాలు పోతున్నా సరే ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటే మాత్రం కుదరదని స్పష్టంచేశారు. ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత సీఎంగా తనపైఉందని, వారినెవరు కష్టపెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టబోదన్నారు. పుష్ప-2 సినిమా బెనిఫిట్‌షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ శనివారం శాసనసభలో లేవనెత్తారు. ఓ మహిళ ప్రాణం పోయినా, ఆమె కొడుకు చావుబతుకుల్లో ఉన్నా ఫిల్మ్‌స్టార్ చేతులూపుకొంటూ రోడ్‌షో చేశారని... ఆ రోజు ఏం జరిగిందో ప్రకటన చేయాలని కోరారు.

ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "ఈనెల 4న బెనిఫిట్‌షోకు హీరో, హీరోయిన్లు వస్తారని సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు దరఖాస్తు చేసింది. అక్కడ 7-8 థియేటర్లు ఉండటంతో రద్దీని నియంత్రించడం కష్టమవుతుందని 3వ తేదీనే పోలీసులు అనుమతిని తిరస్కరించారు. థియేటర్‌కున్నది ఒకటే దారికావడంతో వేల మంది అభిమానులను నియంత్రించలేమని, సెక్యూరిటీ ఇవ్వలేమనీ స్పష్టంచేశారు. అయినా 4న రాత్రి 9-9.30 గంటల మధ్య హీరో వచ్చారు. నేరుగా వచ్చి థియేటర్‌లో సినిమా చూసి వెళ్లిపోతే ఇంత ఇబ్బంది జరగకపోయి ఉండేదేమో. కానీ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ నుంచి చేయి ఊపుకుంటూ రోడ్‌షోగా వెళ్లడంతో థియేటర్ చుట్టూ వేల మంది అభిమానులు జమయ్యారు. హీరో కారును లోపలికి పంపించేందుకు గేటు తెరవడంతో వారంతా ఉప్పెనలా తోసుకురావడంతో రేవతి(మృతురాలు)తోపాటు ఆమె కుమారుడు ఒకవైపు... ఆమె భర్త, కుమార్తె మరోవైపు వెళ్లాల్సివచ్చింది.

హీరోను థియేటర్ లోపలికి తీసుకువెళ్లే క్రమంలో అభిమానులను 50-60 మంది బౌన్సర్లు అడ్డదిడ్డంగా తోసేశారు. అప్పుడు తొక్కిసలాట జరిగింది. హీరో లోపలికి వెళ్లాక గుంపును పోలీసులు క్లియర్ చేస్తే తల్లీకొడుకులు అక్కడ పడి ఉన్నారు. అంత తొక్కిసలాటలోనూ ఆ తల్లి తన కుమారుడ్ని జాగ్రత్తగా కాపాడుకున్నట్లు వీడియోలో చూశా. తల్లిప్రేమ ఎలా ఉంటుందో నాకు అర్థమైంది. ప్రాణాలు పోతున్నాసరే ఆమె తన కుమారుడి చేయిని గట్టిగా పట్టుకునే ఉంది. అలాంటి పరిస్థితుల్లో పోలీసులు వారికి ప్రథమచికిత్స చేసి హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లేసరికే తల్లి చనిపోయింది. బాలుడు కోమాలోకి వెళ్లిపోయాడు" అని వివరించారు.

మహిళ చనిపోయిందన్నా... హీరో రోడ్‌షో చేశారు

"ఆసుపత్రి నుంచి పోలీసులు వెనక్కి వచ్చేసరికి వేల మంది ఇంకా అక్కడే ఉన్నారు. థియేటర్‌లో హీరో బాల్కనీలో కూర్చుని ఉండటంతో అభిమానులు అతని వద్దకు వెళ్లేందుకు ఎగబడే పరిస్థితి నెలకొంది. పరిస్థితిని అదుపు చేసేందుకు హీరోను అక్కడి నుంచి పంపించాలనుకున్నారు. కానీ, పోలీసులను లోపలికి వెళ్లనీయకుండా థియేటర్ నిర్వాహకులు అడ్డుకున్నారు. ఏసీపీని చాలాసేపు హీరో వద్దకు వెళ్లనీయలేదు. చివరకు ఏసీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ హీరో వద్దకు వెళ్లారు. తల్లి చనిపోవడంతోపాటు కుమారుడు కోమాలో ఉన్న

- మిగతా 2వ పేజీలో

అభిమాని మరణం నన్నెంతో కలచివేస్తోంది

నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది

థియేటర్ దగ్గర రోడ్ షో చేయలేదు

లీగల్‌టీం సూచనతోనే బాధిత కుటుంబాన్ని కలవలేకపోయా

నటుడు అల్లు అర్జున్

హైదరాబాద్: "సంధ్య థియేటర్ దగ్గర రోడ్ షో చేశానని నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. థియేటర్‌కు అత్యంత దగ్గరలో ఉన్నప్పుడు ఎక్కువ మంది జనం ఉండటంతో కారు ఆగిపోయింది. దానివల్లే నేను పైకిలేచి చేతులు ఊపాను" అని సినీ నటుడు అల్లు అర్జున్ స్పష్టంచేశారు. "తెలుగు ప్రజల ఖ్యాతి పెంచాలనే ప్రయత్నం చేస్తున్న నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఇది చాలా బాధాకరం. నా వ్యక్తిత్వ హననం జరుగుతోంది" అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శనివారం రాత్రి విలేకరులతో ఆయన మాట్లాడారు.

"అనుమతి లేకున్నా సంధ్య థియేటర్ దగ్గరికి వెళ్లానన్నది పూర్తిగా అబద్ధం. థియేటర్ యాజమాన్యం వారు అనుమతి తీసుకున్నట్లు చెబితేనే నేను అక్కడికి వెళ్లా. పోలీసు అధికారులు సూచించిన డైరెక్షన్‌లోనే వెళ్లా. వారే జనాన్ని క్లియర్ చేస్తుంటే అనుమతి ఉందనుకొని ముందుకెళ్లాను. వేల మంది జనం పూర్తిగా నా కారుకు దగ్గరగా వచ్చారు. ఒక్కసారి కనిపిస్తే గానీ... వారక్కడి నుంచి వెళ్లరని అలా చేశా. అంతమంది వచ్చినప్పుడు కారులోనే కూర్చుంటే ఎలా ఉంటుంది? థియేటర్‌లోకి వెళ్లి కూర్చుంటే ఏ పోలీసు అధికారీ... నా దగ్గరకు వచ్చి జరిగిన దుర్ఘటన గురించి చెప్పలేదు. నా మేనేజ్‌మెంట్ టీం వచ్చి బయట ఎక్కువ మంది ఉన్నారని, థియేటర్ నుంచి వెళ్లిపోవాలని సూచించింది.

వారు చెప్పగానే నేను అక్కడి నుంచి వెళ్లిపోయా. అక్కడ ఓ మహిళ మరణించినట్లు, బాలుడు ఆసుపత్రి పాలైనట్లు నాకు తర్వాతి రోజు తెలిసింది. దీంతో దిగ్భ్రాంతికి గురయ్యా. బయట ఆ దుర్ఘటన జరిగిందని

- మిగతా 2వ పేజీలో

సినిమా టికెట్ల ధరలూ పెంచం

ఇక బెనిఫిట్ షోలు ఉండవ్: మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

సంధ్య థియేటర్ ఘటనలో గాయపడిన శ్రీతేజ్‌కు పరామర్శ

ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షల సాయం

హైదరాబాద్, రెజిమెంటల్‌బజార్ - న్యూస్‌టుడే: తెలంగాణలో ఇకపై ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని, సినిమా టికెట్ల ధరలూ పెంచబోమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశం, సమాజం కోసం, అలాగే తెలంగాణ చరిత్ర, యువతకు సందేశాలు అందించే సినిమాలు ఏమైనా వస్తే అప్పుడు బెనిఫిట్ షోల గురించి ఆలోచిస్తామన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో గాయపడి సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను శనివారం సాయంత్రం ఆయన పరామర్శించారు. అమెరికా నుంచి అత్యాధునిక మందులు తెప్పించైనా బతికించాలని వైద్యులకు సూచించారు. బాలుడి తండ్రి భాస్కర్‌తో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

"బెనిఫిట్ షో చూసేందుకు వచ్చి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది. ఆమె కుమారుడు శ్రీతేజ్‌కు గొంతులో పైపులు వేసి ఆహారం అందిస్తున్నారు. ప్రస్తుతం చాలా బలహీనంగా ఉన్నాడు. ఎలాంటి చలనం లేదు. అతడి ఆరోగ్యంపై వైద్యులు ఏమీ చెప్పలేకపోతున్నారు. మాటలు కూడా రాకపోవచ్చని, కోలుకోవడానికి

- మిగతా 2వ పేజీలో

వందేళ్ల విధ్వంసం.. వెయ్యేళ్లకు సరిపడా సంపాదన

భారాస పాలన నిర్వాకమిదే..

రైతుబంధులో రూ. వేల కోట్లు అనర్హులకు ఇచ్చారు

అన్నదాతలను ఆదుకునే బాధ్యత మాది

నిధుల కొరత వల్లే గ్యారంటీల అమలు ఆలస్యం

శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: భారాస పదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రెండుసార్లు సీఎం పదవి పొంది.. వందేళ్ల విధ్వంసం చేసి.. వెయ్యేళ్లకు సరిపడా సంపాదించుకున్నారని ధ్వజమెత్తారు. తప్పుడు లెక్కలు చూపి 11.5 శాతం అధిక వడ్డీతో రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేశారని, మిగులు రాష్ట్రాన్ని దివాలా తీయించారని విమర్శించారు. చేసిన పాపాలకు భారాస నేతలు.. ప్రజలకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలన్నారు. రైతుభరోసాపై శనివారం శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

రాళ్లకు, గుట్టలకూ ఇద్దామా?

'రైతు భరోసాను ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నాం. దీని విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. రైతులను ఆదుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. భూమినే నమ్ముకుని, భూమిని తల్లిలా భావించిన రైతులను ఆదుకోవాలనేదే మా ఆలోచన. భారాస ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతుబంధు రూపంలో ఖర్చు చేసింది. సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, జాతీయ రహదారుల్లో పోయిన భూములకు.. మొత్తం రూ. 22 వేల కోట్లు చెల్లించి..

అనర్హులకు లబ్ధి చేకూర్చారు. గజ్వేల్ నియోజకవర్గంలోని రాజీవ్ రహదారికి, ఆమనగల్లు ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు, క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతుబంధు ఇచ్చారు. వాళ్ల అనుయాయులు కొందరు దొంగ పాస్‌పుస్తకాలు, నకిలీ పట్టాల ద్వారా కూడా రైతుబంధు పొందారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50 కి.మీ. పరిధిలో 70-80 శాతం వ్యవసాయం చేయడం లేదు. కానీ గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల 3 కోట్ల ఎకరాలకు డబ్బులిచ్చుకుంటూ వెళ్లారు. ఇప్పుడు కూడా రాళ్లకు, గుట్టలకు, రహదారులకు రైతు భరోసా ఇద్దామా? జమీందార్లు, భూస్వాములకూ ఇవ్వాలా? 80 వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రైతు

- మిగతా 2వ పేజీలో

'రైతుబంధు'ను యథాతథంగా కొనసాగించాలి

మంత్రివర్గ ఉపసంఘం నివేదికను బయటపెట్టాలి

ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా

శాసనసభలో రైతుభరోసాపై చర్చలో కేటీఆర్

హైదరాబాద్: రైతుబంధు పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని భారాస ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుభరోసా పథకంపై శనివారం శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ.. రైతుబిడ్డ ప్రభుత్వ ఉద్యోగి అయితే రైతుబంధు ఇవ్వరా? భూమితో తరతరాలుగా వారికున్న బంధాన్ని తెంపివేస్తారా? అని ప్రశ్నించారు. "రైతుబంధులో రాష్ట్ర ప్రభుత్వం కోతలకు సిద్ధపడిన తర్వాతే దాని అమలు కోసం అంటూ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉపసంఘం నివేదికను ప్రజల ముందుపెట్టాలి. రైతుభరోసాపై ముందు నుంచే కుట్రలు చేస్తున్నారు. మొత్తం 70 లక్షల మంది రైతన్నలకు 1.53 కోట్ల ఎకరాలకు ప్రతి సీజన్లో ఎకరానికి రూ.15,000 ఇవ్వాలంటే

- మిగతా 2వ పేజీలో

సభా సమయం పాటించడంలో ఆదర్శంగా ఉండాలి: హరీశ్‌రావు

హైదరాబాద్: శాసనసభ సమావేశాలను తమ హయాంలో రోజూ నిర్ణీత సమయానికి ప్రారంభించేవాళ్లమని, ఈరోజు(శనివారం) ఉదయం 10.10 గంటలకు అంటే పది నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారని, నిత్యం ఇలాగే ఆలస్యమవుతోందని భారాస సభ్యుడు హరీశ్‌రావు అన్నారు. శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడుతూ "రోజూ శాసనసభ సమావేశం 5 నుంచి 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమవుతోంది. సభను నడపటంలో, సమయాన్ని పాటించడంలో మనమే అందరికీ ఆదర్శంగా ఉండాలి. ఇలా ఆలస్యం చేయడం సబబు కాదు" అని పేర్కొన్నారు. సభాపతి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ శనివారం జీరో అవర్ నిర్వహించాలా వద్దా అనే అంశంపై తన ఛాంబర్‌లో చర్చ జరిగినందున కొంచెం ఆలస్యమైందని తెలిపారు. ఎప్పుడూ ఆలస్యం

ఫార్ములా ఈ-రేసు దర్యాప్తులో దూకుడు

పురపాలక శాఖ నుంచి దస్త్రాలు సేకరిస్తున్న ఏసీబీ

సోమవారం నుంచి రంగంలోకి ఈడీ

హైదరాబాద్: సంచలనాత్మకంగా మారిన ఫార్ములా ఈ-రేసు కేసు దర్యాప్తులో అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) దూకుడు పెంచింది. దర్యాప్తునకు అవసరమైన దస్త్రాలు, సంబంధిత ధ్రువపత్రాల సేకరణలో నిమగ్నమైంది. మరోవైపు ఫెమా, నిధుల మళ్లింపు కేసు నమోదు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సోమవారం నుంచి పని మొదలుపెట్టనుంది. ఫార్ములా ఈ-రేసు నిర్వహణ పేరుతో రూ.54 కోట్లు విదేశీ సంస్థకు చెల్లించారని, ఈ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. విదేశీ సంస్థకు నిధులు చెల్లించినప్పటికీ రిజర్వు బ్యాంకు అనుమతి తీసుకోకపోవడం ఫెమా ఉల్లంఘన కిందికే వస్తుందని, దాంతోపాటు నిధుల మళ్లింపు జరిగినట్లు కూడా అనుమానిస్తున్న ఈడీ అధికారులు పీఎంఎల్‌ఏ చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. ఏసీబీ కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించగా పది రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశించింది.

- మిగతా 2వ పేజీలో

సామాన్యుల్ని కష్టపెడితే ఎవర్నీ వదలం

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని హీరోకు క్లియర్‌గా చెప్పారు. మీరిక్కడే కూర్చుంటే అభిమానులను నియంత్రించలేమని, లాఠీఛార్జి చేయాల్సిన పరిస్థితి వస్తుందని, వెళ్లిపోవాలని సూచించారు.

హీరో మాత్రం సినిమా పూర్తయ్యేవరకు వెళ్లబోనని చెప్పారు. అనంతరం డీసీపీ వెళ్లి మీరు వెళ్లకపోతే పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాల్సి వస్తుందని స్పష్టంచేశారు. రాత్రి సుమారు 12 గంటల సమయంలో ఆయన్ని బయటికి తీసుకొచ్చి బండి ఎక్కించారు. అప్పుడూ హీరో కారులో వెళ్లిపోకుండా బండెక్కి చేతులూపుకొంటూ మళ్లీ రోడ్‌షో చేశారు. తొక్కిసలాటపై పోలీసులు కొందరిని అరెస్టు చేశారు. ఏం జరిగిందో కోర్టుకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. ఈక్రమంలోనే ఏ-11గా ఉన్న హీరోను 11 రోజుల తర్వాత అరెస్టు చేసేందుకు ఇంటికెళ్లిన పోలీసులతో ఆయన దురుసుగా ప్రవర్తించడంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు" అని వెల్లడించారు.

అర్ధరాత్రి జైలు తలుపులు తెరుచుకోవు

"ఒక్కరోజు హీరోను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లినందుకు వెంటనే హైకోర్టుకు వెళ్లారు. అడ్జార్న్‌మెంట్, లంచ్ మోషన్ పిటిషన్లు వేసి బెయిల్ పొందారు. అదేరోజు రాత్రి 11-12 గంటలకు జైలు తలుపులు తెరిచి అతడ్ని వదిలిపెట్టాలని అడిగారు. అలా విడిచిపెట్టే ప్రొసీజర్ ఏమైనా ఉందా? నా ఇంటి విషయమైతే ఎంత రాత్రైనా తలుపులు తెరిచి పంపించొచ్చు. జైలు తలుపులు తెరవడం నా చేతిలో ఉండదు. ఎవరైనా చట్టప్రకారమే నడుచుకోవాలి. మనం ఎక్కడికి వెళ్తున్నాం. సినిమావాళ్లకు జవాబుదారీతనం ఉందో లేదో అనేది పక్కనపెట్టండి. కానీ.. పది, ఇరవయ్యేళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసినవాళ్లు తన స్నేహితుడిపై కేసు ఎలా పెడతారని నన్ను ప్రశ్నిస్తున్నారు. మీ స్నేహితుడైతే బారాఖూన్ మాఫ్ అవుతుందా? నా సోదరుడికే మాఫ్ లేదు. నేను ఈ కుర్చీలో కూర్చున్నా అంబేడ్కర్ చేసిన చట్టాన్నే అమలు చేస్తా. సినిమా పెద్దలకు నేను ఒకటే చెబుతున్నా. సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలూ పొందండి. ప్రభుత్వం మీకు సహకరిస్తుంది. అది మా ప్రభుత్వ విధానం. కానీ, సినీపరిశ్రమ అమానవీయంగా ఉండొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు.

హీరో ఏమైనా భగవత్ స్వరూపుడా?.. ఇది ఏ రకమైన మానవత్వం?

"అల్లు అర్జున్‌ను అరెస్టు చేసే నాటికి రేవతి చనిపోయి 11 రోజులైనా హీరోగానీ, ఆయన కుటుంబ సభ్యులుగానీ ఆసుపత్రికి వెళ్లి చావుబతుకుల్లో ఉన్న ఆమె కుమారుడిని పరామర్శించలేదు. ఇది ఏరకమైన మానవత్వం? ఇలా వ్యవహరించిన వారిని పోలీసులు విధి నిర్వహణలో భాగంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తే ఒకాయన అడ్డగోలుగా ఎక్స్‌లో పెట్టారు. ఉద్యమ సమయంలో షూటింగులు నడవొద్దని చెప్పిన వ్యక్తులకు ఈ రోజు ఆ హీరో భగవత్ స్వరూపుడయ్యారు. ఆయన్ని పోలీసులు ముట్టుకుంటారా, అసలీ రాష్ట్రంలో ఏం జరుగుతోందని ప్రశ్నిస్తున్నారు. పోయిన ప్రాణానికి విలువ ఇవ్వకుండా... అందుకు కారణమైన వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిస్తే తప్పుపట్టే ప్రజాప్రతినిధులను ఏమనాలి? ముఖ్యమంత్రిని బద్నాం చేయాలని, తిట్టాలని ఎంత నీచమైన భాష మాట్లాడారు? నాకేముంటుంది? ఆ సినిమాకు రాయితీలతోపాటు ప్రత్యేకషోలు వేసుకోవడానికి అనుమతులిచ్చింది మా ప్రభుత్వమే కదా... సినీ పరిశ్రమను ప్రోత్సహించాలనేది మా విధానం. అయితే, ప్రజల ప్రాణాలను తీసే వారినీ ఏమీ అనొద్దంటే ఎలా? స్టార్స్, ఫిల్మ్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్ అని భావించేవారు ఎవరినైనా హత్య చేసినా కేసు నమోదు చేయొద్దని మీరు చట్టం చేయండి. అప్పుడు మేం దాన్నే అమలు చేస్తాం. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాల్సిందే. బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి ఈరోజు వరకూ సినీప్రముఖులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఒక్కరోజు పోలీస్‌స్టేషన్‌కు పోయిన హీరో ఇంటి దగ్గర క్యూ కట్టి ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఆయనకేదో ప్రమాదంలో కాళ్లూ చేతులు పోయినట్లు, కిడ్నీలు దెబ్బతిన్నట్లు కన్నీరు కారుస్తున్నారు. నేను సూటిగా అడుగుతున్నా... తల్లి చనిపోయి, 20 రోజులుగా తొమ్మిదేళ్ల పిల్లాడు చావుబతుకుల మధ్య ఉంటే ఈ సినీప్రముఖులు ఒక్కరైనా ఆసుపత్రికి వెళ్లారా...? అంటే వారేం ఆలోచిస్తున్నారో నాకైతే తెలియదు. ఇది సిగ్గుపడాల్సిన విషయం. సీతక్కతోసహా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆసుపత్రికి పంపించి పిల్లాడి ఆరోగ్యంపై నిరంతరం నేనే పర్యవేక్షణ చేస్తున్నా" అని స్పష్టంచేశారు.

అభిమాని మరణం నన్నెంతో కలచివేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

తెలిసి కూడా నేను అలాగే సినిమా చూస్తున్నానని ప్రచారం చేస్తోంటే బాధగా ఉంది. ఆ సంఘటన గురించి మరుసటి రోజు తెలిసిన వెంటనే బన్నీవాసుకు ఫోన్ చేసి ఆసుపత్రికి వెళ్లాలని సూచించా. నేను కూడా వస్తానంటే వద్దన్నారు. పరిస్థితి గందరగోళంగా ఉందన్నారు. నాపై కేసు పెట్టారని, కలవడానికి వీల్లేదని నా లీగల్ టీం కూడా చెప్పింది. అందుకే అక్కడికి వెళ్లలేక పోయా" అని అల్లు అర్జున్ స్పష్టంచేశారు.

ఇతర నటుల అభిమానులు చనిపోతేనే వెళ్లినవాణ్ని

"చిరంజీవి, పవన్‌కల్యాణ్‌ల అభిమానులు చనిపోతే ఆయా బాధిత కుటుంబ సభ్యుల్ని పరామర్శించా. అలాంటిది నా అభిమాని మరణిస్తే కలవాలని నాకు ఉండదా? నేను వెళ్లడానికి లీగల్‌గా కుదరదన్నారు కాబట్టే వెళ్లలేదు. సినిమాకు సంబంధించిన అన్నిరకాల సక్సెస్ మీట్లను రద్దు చేసుకున్నాం. నా తండ్రిని ఆసుపత్రికి వెళ్లాలని చెప్పా. నాకు సంబంధించిన వాళ్లను కూడా రేవతి కుటుంబాన్ని పరామర్శించాలని సూచించా. రేవతి కుటుంబాన్ని నేను పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు" అని మాట్లాడే క్రమంలో అల్లు అర్జున్ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.

ప్రభుత్వాన్ని తప్పుబట్టడం లేదు

"నేను ఎవర్నీ నిందించడానికి ప్రెస్‌మీట్ పెట్టలేదు. తప్పుబట్టడం లేదు. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించింది. పోలీసులు కూడా అక్కడ చాలా కష్టపడ్డారు. నాతో ఓ పోలీసు అధికారి మాట్లాడారు. 'ఎన్నో కార్యక్రమాలకు బందోబస్తు చేశాం కానీ ఇక్కడ ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం' అని చెప్పారు. ఈ బాధాకరమైన సందర్భంలో నాకు పూర్తిగా గందరగోళంగా ఉంది. సినిమా విజయం సాధించిన ఆనందమే లేదు" అని ఆవేదన వ్యక్తంచేశారు.

థియేటర్‌కు వచ్చిన వాళ్లు సంతోషంగా ఉండాలనుకుంటా...

"సినిమా థియేటర్ నాకు దేవాలయం లాంటిది. అలాంటి ప్రదేశంలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరం. థియేటర్‌కు వచ్చిన ప్రతి ఒక్కరినీ సంతోషపరచాలనేదే నా ప్రయత్నం. మూడేళ్లు కష్టపడి తీసిన సినిమా ఎలా వచ్చిందో... ప్రేక్షకులు, అభిమానుల స్పందన ఎలా ఉందో తెలుసుకోవడానికి నేనే సంధ్య థియేటర్‌కు వెళ్లా. ప్రతి సినిమా విడుదలకు అక్కడికి వెళ్తా. కానీ, ఎప్పుడూ ఇలా జరగలేదు. ఎప్పటికప్పుడు శ్రీతేజ్ ఆరోగ్య సమాచారం తెలుసుకుంటున్నా. నాకు కూడా శ్రీతేజ్ వయసు పిల్లలున్నారు. శ్రీతేజ్ కోలుకుంటున్నందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థ, దర్శకుడు సుకుమార్‌లతో కలిసి రేవతి కుటుంబానికి పెద్ద మొత్తంలో సాయం చేయాలనుకుంటున్నాం" అని అల్లు అర్జున్ వెల్లడించారు.

వందేళ్ల విధ్వంసం.. వెయ్యేళ్లకు సరిపడా సంపాదన

(మొదటి పేజీ తరువాయి)

భరోసాపై సూచనలిస్తారని మేం భావించాం. కానీ సభలోకి వస్తే సమాజం ముందు తల దించుకోవాల్సి వస్తుందని.. ఆయన రాలేదేమో!

అబద్ధాల సంఘం నాయకుడు రాలేదు

భారాస ఏలుబడిలో మూడువేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు ఆత్మహత్యల్లో మహారాష్ట్రది మొదటి స్థానమైతే.. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి భారాస నాయకులు తల దించుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. రైతు ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. ఇలా అబద్ధాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు శాసనసభకు రాలేదు. ఉపాధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు మాత్రం వచ్చారు.

రుణమాఫీ మా బాధ్యత

భారాస ప్రభుత్వం.. మొదటి ఐదేళ్లలో లక్ష రూపాయల రుణమాఫీకి ఖర్చు చేసింది రూ.16,143 కోట్లు. అది కేవలం వడ్డీకే సరిపోయింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక వాళ్లు చేసిన రుణమాఫీ రూ.11,909 కోట్ల 31 లక్షలు మాత్రమే. ఇందులో రూ. 8,515 కోట్లు వడ్డీకే సరిపోగా.. రుణమాఫీ రూ.3384 కోట్లు మాత్రమే. పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27 వేల కోట్లు. కానీ దేశంలో ఎక్కడా లేని విధంగా మా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 25,35,963 మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ ప్రక్రియను 27 రోజుల్లోనే పూర్తిచేసి రైతుల రుణం తీర్చుకుంది. రుణమాఫీ పూర్తిగా చేయాలంటున్నారు. రుణమాఫీ చేస్తే సరిపోతుందా? ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వవద్దా? ప్రభుత్వ ఉద్యోగులు, రూ. లక్షల్లో వేతనాలున్నవారికీ సాయం చేయాలంటున్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు, టాటా, బిర్లాల వంటి ధనికులకూ ఇవ్వాలంటున్నారు.. ఇది సమంజసమేనా?

అభివృద్ధి చేసుకోవాలా వద్దా?

తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలా?వద్దా?.. ఆర్థిక ఉగ్రవాదులను ఇంకెంతకాలం భరించాలి? మూసీ ప్రాజెక్టు, పరిశ్రమలు, మెట్రో విస్తరణ.. ఇలా అన్నిటికీ అడ్డుపడితే అభివృద్ధి ఎలా సాధ్యం? ఆర్ఆర్ఆర్, ఫ్యూచర్ సిటీ వంటివి చేపట్టాలా? వద్దా? పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయకుండా నల్గొండకు ద్రోహం చేశారు. మూసీ వద్దకు నేను, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గన్‌మెన్ లేకుండా వస్తాం. మీ బావ, బావమరుదులు రండి. అఖిలపక్ష ఎమ్మెల్యేలను సియోల్‌లో అధ్యయనానికి రావాలని మేం ఆహ్వానిస్తే.. భారాస తన ఎమ్మెల్యేలపై ఒత్తిడి చేసి మాతో రానివ్వలేదు.

ఆ నిధులుంటే అద్భుతాలు చేసేవాళ్లం

భారాస పాపాల ఫలితాన్ని మేం అనుభవిస్తున్నాం. నిధుల కొరత వల్ల రైతుభరోసా, మహిళలకు ఆర్థికసాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద తులం బంగారం వంటివి ఇవ్వలేకపోతున్నాం. ఆరు గ్యారంటీల్లో కొన్ని ఆలస్యం కావడానికి ఇదే కారణం. నిజంగా రూ. 1.27 లక్షల కోట్లు మా దగ్గర ఉంటే అద్భుతాలు సృష్టించేవాళ్లం. ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఇచ్చేవాళ్లం. విద్యార్థులకు బోధన రుసుములు వెంటనే చెల్లించేవాళ్లం. ఆరోగ్యశ్రీ బిల్లులు నెల ముందే ఇచ్చేవాళ్లం. యంగ్ ఇండియా విశ్వవిద్యాలయానికి నిధులిచ్చేవాళ్లం. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు భవనాలు నిర్మించేవాళ్లం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేనాటికి రూ. 16,143 కోట్ల మిగులు బడ్జెట్, రూ. 72 వేల కోట్ల అప్పు మాత్రమే ఉంది. పదేళ్లలో భారాస ప్రభుత్వం చేసిన అప్పు రూ. 7,11,911 కోట్లు. 19 కార్పొరేషన్ల పేరు మీద రూ.1,29,650 కోట్ల అప్పు చేశారు. అంత భారీ రుణాలు తెచ్చి మీ ప్రభుత్వం చేసిందేంటి? 'కూలేశ్వరం' ప్రాజెక్టు కట్టి రూ. 1.02 లక్షల కోట్లు చెల్లించారు. దాంతో 50 వేల ఎకరాల ఆయకట్టు పెరిగింది. సర్పంచులకు బిల్లులు, ఫీజు రీయింబర్స్‌మెంటు, ఆరోగ్యశ్రీ.. ఇలా అన్నీ కలిపి రూ.40,154 కోట్ల బకాయిలు మా ప్రభుత్వంపై పడ్డాయి. కాంగ్రెస్ వచ్చాక రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని హరీశ్ అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ అప్పు రూ. 7.22 లక్షల కోట్లు మాత్రమే. అందులో భారాస చేసిన రూ. 7.11 లక్షల కోట్లు మినహాయిస్తే.. మా ప్రభుత్వం తెచ్చిన రుణం రూ.11 వేల కోట్లే. భారాస నాయకులు స్విస్ బ్యాంకులకు అప్పులిచ్చే స్థాయిలో ఉన్నారు. వాళ్లు అనుకుంటే రూ. రూ. 7 లక్షల కోట్ల రుణాన్ని వెంటనే కట్టేయగలరు.

వడ్డీలు చెల్లించేందుకు అప్పులు

2014 నాటికి ఏటా రూ. 6500 కోట్ల మిత్తీలు కట్టాల్సిన పరిస్థితి ఉండగా.. మీరు పదేళ్లలో చేసిన అప్పు వల్ల 2023 నాటికి నెలకు రూ. 6500 కోట్ల వడ్డీ కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలో ఎక్కడా లేని విధంగా 11.5 శాతం వడ్డీతో రుణాలు తెచ్చారు. ప్రపంచబ్యాంకు, జైకా తదితర సంస్థలు 2-3 శాతం వడ్డీ మాత్రమే తీసుకుంటున్నాయి. నేను తరచూ దిల్లీ వెళ్లేది ఇందుకే. కేంద్ర ఆర్థికశాఖ అధికారులను కలిసి వడ్డీరేటును 7 శాతం మేరకు తగ్గించాలని అభ్యర్థిస్తున్నాను. భారాస చేసిన పాపాల వల్ల వడ్డీ చెల్లింపుల కోసం రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. ఇలా రాష్ట్రంపై ఆర్థికభారం మోపిన వారిని ఇతర దేశాల్లో అయితే ఉరి తీస్తారు. దుబాయ్‌లో రాళ్లతో కొట్టి చంపేస్తారు.

ఫార్ములా ఈ-రేసు దర్యాప్తులో దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన నిందితులైన అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్‌రెడ్డిలను ఏసీబీ అరెస్టు చేయాలంటే ఎలాంటి అడ్డంకులూ ఎదురుకావు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం దీనికి సంబంధించి ఏసీబీ ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ దర్యాప్తు యథావిధిగా కొనసాగిస్తోంది. 2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన రేసుతోపాటు 2024 ఫిబ్రవరి 10న నిర్వహించాలని భావించిన మరో రేసుకు సంబంధించి ఫార్ములా ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈవో)తో పురపాలకశాఖ నిర్వహించిన ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలను కూడా సేకరిస్తుంది. అసలు ఈ రేసు నిర్వహణకు ప్రతిపాదనలు ఎలా సిద్ధం చేశారు? ఎవరు ఆమోదించారు? ఖర్చులు ఎలా అంచనా వేశారు? చెల్లింపులు ఎలా జరిపారు? వంటి వాటికి సంబంధించిన ప్రతి దస్త్రం తెప్పించుకుంటోంది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగుల వివరాలను సేకరిస్తున్న అధికారులు అవసరమయ్యే పక్షంలో వారందరి వాంగ్మూలం నమోదు చేయనుంది. ఈ వ్యవహారంలో నిబంధనలు ఏమి చెబుతున్నాయి, ఉల్లంఘనలు ఎక్కడ జరిగాయి అనే వివరాలను జల్లెడ పట్టనుంది. కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని మాత్రమే హైకోర్టు చెప్పింది. దీంతో ఆయనతోపాటు మిగతా ఇద్దరు నిందితులను ఏసీబీ కార్యాలయానికి పిలిపించి విచారించే అవకాశం ఉంది.

నగదు లావాదేవీల వివరాలు సేకరించనున్న ఈడీ..

మరోపక్క ఈడీ కూడా సోమవారం నుంచి దూకుడు పెంచనుంది. అవసరమైన దస్త్రాలు పంపమని ఆరోజు పురపాలక పట్టణాభివృద్ధి సంస్థకు లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది. సర్టిఫైడ్ జిరాక్స్ కాపీలు సేకరించి ఇందులో విదేశీ సంస్థకు చెల్లింపులు, నగదు లావాదేవీలకు సంబంధించిన వివరాలు సేకరించనున్నారు. ఆ తర్వాత నిందితులకు నోటీసులు జారీ చేసి విచారించడంతోపాటు వారి వాంగ్మూలం కూడా నమోదు చేయనుంది.

'రైతుబంధు'ను యథాతథంగా కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ.23 వేల కోట్లు అవసరం. కానీ రూ.15 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎకరానికి రూ.7,500 ఇస్తామని చెప్పి.. 2023-24 రబీలో రూ.5 వేలే ఇచ్చింది. అంటే రూ. 2500 బాకీ. 2024 వానాకాలంలో ఇవ్వాల్సిన రూ.7,500 ఇవ్వలేదు. ఇప్పుడు యాసంగిలో ఇవ్వాల్సిన రూ.7,500తో కలిపి.. కాంగ్రెస్ ఒక్కో రైతుకు ఎకరానికి రూ. 17,500 బాకీ పడింది. అంటే సుమారు రూ.26,775 కోట్లు. ఈ సొమ్మంతా రైతన్నలకు ఇచ్చేదాకా మా పార్టీ వదిలిపెట్టదు.

పాన్‌కార్డుంటే కోత పెడతారా?

ఎన్నికల హామీల్లో.. అందరికీ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కొందరికే అని చెబుతున్నారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా పాన్‌కార్డులు ఉన్నాయి. వారందరికీ రైతుబంధు కోత పెడతారా? 22 లక్షల మంది కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. ఇప్పుడు రైతు భరోసా ఇస్తారని ఆ రైతులు ఎదురు చూస్తున్నారు. ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే.. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా ఇచ్చేసి, రాజకీయ సన్యాసం చేస్తా. సాగు చేసే భూములకు మాత్రమే రైతుబంధు ఇస్తామని చెప్పడం వల్ల అనేక మంది రైతు భరోసాను కోల్పోతారు. అనేక చోట్ల మూడు పంటలు కూడా పండిస్తారు. వారికి మూడుసార్లు రైతుబంధు ఇస్తారా? ఏడాది మొత్తం సాగులో ఉండే పత్తి,

కంది, ఆయిల్‌పామ్, జామ, మామిడి వంటి పంటలకు రైతు భరోసా ఉంటుందో లేదో స్పష్టం చేయాలి.

రైతుబంధు పొందిన వారిలో 98% చిన్న, సన్నకారు వర్గాల రైతులే ఉన్నారు. మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలో 20-30 ఎకరాల రైతులు కూడా వలస కూలీలుగా వెళ్లే పరిస్థితి ఉండేది. మా హయాంలో ఎకరాల పరిమితులేమీ పెట్టకుండా.. అందరినీ సమదృష్టితో చూసి రైతుబంధు అమలు చేయడంతో తెలంగాణ అన్నపూర్ణగా అవతరించింది. రైతు విలువ, భూమి విలువ పెరిగి సాగు సంబురమైంది. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారు. వందల ఎకరాల పెద్ద రైతులకు లాభమంటూ దుష్ప్రచారం చేశారు. అధికారంలోకి వస్తే తొలి మంత్రివర్గ సమావేశంలోనే హామీలకు, గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాట ఏమైంది?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

సినిమా టికెట్ల ధరలూ పెంచం

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికి పైగా పట్టవచ్చని అంటున్నారు. శ్రీతేజ్ కోలుకునేంత వరకు ఆసుపత్రి ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరిస్తుంది. వారి కుటుంబానికి అన్ని రకాల సాయాన్ని అందిస్తాం. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పేందుకు సీఎం రేవంత్ ఆదేశాలతో ఆసుపత్రికి వచ్చా" అని మంత్రి కోమటిరెడ్డి వివరించారు.

హీరోలు, సినీ పరిశ్రమపై సీఎంకు, ప్రభుత్వానికి కోపం లేదు: మంత్రి శ్రీధర్‌బాబు

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని... ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి సినీ హీరోలు, పరిశ్రమపై ఏమాత్రం కోపం లేదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. అసెంబ్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన సంధ్య థియేటర్ ఘటనపై స్పందించారు. "పోలీసులు హెచ్చరించే వరకు అల్లు అర్జున్ సంధ్య థియేటర్ నుంచి వెళ్లలేదు. ఘటనలో మహిళ చనిపోయారని తెలిసినా బాధ్యతగా వ్యవహరించలేదు. థియేటర్ నుంచి బయటకు వెళ్లేటప్పుడు కూడా ఓపెన్‌టాప్ వాహనంలో ప్రయాణించడం అభ్యంతరకరం. ఘటన జరిగాక వారు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదు. సినీ పరిశ్రమతోపాటు శాంతిభద్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది" అని ఆయన స్పష్టంచేశారు.

సభా సమయం పాటించడంలో ఆదర్శంగా ఉండాలి: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

కావడం లేదని, తాను 9 నుంచి 9.30 గంటల కల్లా శాసనసభకు వస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ సభ్యుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక విధంగా సభను కించపరచడం, పోడియంలోకి రావడం అలవాటుగా మారిందని భారాసను ఉద్దేశించి అన్నారు. ఎప్పుడు సభను మొదలుపెట్టామనేది కాదు, ప్రజాసమస్యలపై ఎంతసేపు చర్చించామనేది ముఖ్యమని చెప్పారు. అతి ముఖ్యమైన బిల్లులపై భారాస సభ్యులు చర్చకు రాలేదని, చివరికి వారే ఆర్థికమంత్రిపై పెట్టిన ప్రివిలేజ్ తీర్మానంపై చర్చ జరగకుండా చేశారని యెన్నం విమర్శించారు.

ప్రజల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చాం

ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధం

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి సిద్ధంగా ఉంది

ఓయూలో ప్రజాపాలన బహిరంగ సభలో – టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

Shot on OnePlus
Hyderabad | 2024.12.21 20:29

సికింద్రాబాద్,డిసెంబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతోనే అధికారం లోకి వచ్చామని,ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తామని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.భవిష్యత్ లో మరిన్ని ఉద్యోగాల భర్తీ కి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగులకు యాభై వేల ఉద్యోగాలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతా బహిరంగ సభను టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ విద్యార్థి నాయకుడు చనగాని దయాకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,గ్రంధాలయ చైర్మన్ రియాజ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ట్స్ కళాశాల ముందు నిలబడి కృతజ్ఞత సభలో విద్యార్థులతో మాట్లాడడం గర్వంగా ఉందన్నారు.ఎన్ఎస్యూఐ నాయకుడి గా ఉన్నప్పుడు ఓయూ తో ఉన్న అనుబందాన్ని గుర్తు చేస్తుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఓయూ విద్యార్థుల పాత్ర ఉందన్నారు.ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రన్ని తెచ్చుకుంటే కేసీఆర్ కుటుంబం రాష్ట్రన్ని దోచుకుందన్నారు.కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు.

త్వరలో కేటీఆర్ కూడా ఈ రేసింగ్ కేసులో జైలుకు వెళ్లడం తప్పదన్నారు.పది సంవత్సరాలు కేసీఆర్ ను నమ్మి అధికారం ఇస్తే,నేడు ఫామ్ హౌస్‌కె పరిమితం అయ్యాడన్నారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని,ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టవలసిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వం కాదని,పధకాలను అమలు చేసే ప్రభుత్వమని, రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు.

తెలంగాణ సెంటిమెంట్ తో అధికారం లోకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు ఏనాడు ఓయూ మోహం చూడలేదన్నారు.ఎవరు ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకు రావచ్చని సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్,ప్రజా కళాకారుడు ఏపూరి సోమన్న,ఓయూ అధ్యక్షుడు మెద శ్రీనివాస్,రంజిత్, వినయ్,ఓంకార్,పవన్,రవి,మోహన్ ఇతర విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

NON STOP LEAKAGES
NO HOTO NOW
WE WANT APPROACH ROAD
REMOVE MOSQUITO BREEDING POND
WE WANT FIRE SAFETY
COMPLETE ALL PROMISED AMENITIES
WANT DRINKING WATER
NO THIRD PARTY CAM NOW

వసతుల లేమితో ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ టవర్ అపార్ట్మెంట్ ఫ్లాట్ల యజమానుల ధర్నా

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్‌లోని ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ కార్యాలయం వద్ద ఒప్పందం ప్రకారం వసతులు కల్పిస్తలేరని ఫ్లాట్ యజమానులు ధర్నా నిర్వహించారు. ఉప్పల్ లోని ఎన్ఎస్ఎల్ కంపెనీలో ఫ్లాట్లు కొనుగోలు సమయంలో యజమానులకు ఇచ్చిన హామీల ప్రకారం వసతులు కల్పించడం లేదంటూ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెయింటెనెన్స్ చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కానీ నిబంధన ప్రకారం వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ టవర్‌లోని ఫ్లాట్లలో భారీగా వాటర్ లీకేజీలు జరుగుతున్నాయని అన్నారు. 24 అంతస్తుల టవర్‌లో కనీస వసతులు, తాగునీరు సరిగా రావడం లేదని, ఫైర్ సేఫ్టీ, వాక్ ఏరియా, గ్రీనరి, కిడ్స్ ప్లే,రూఫ్ గార్డెన్ కనీస వసతులు లేవని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ అపార్ట్మెంట్ కు అప్రోచ్ ప్రధాన రహదారి లేకపోవడం ఆశ్చర్యమన్నారు.ఇంత పెద్ద అపార్ట్మెంట్ కు రేరా, జీహెచ్ఎంసీ,విద్యుత్ శాఖ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని ఫ్లాట్ యజమానులు మండిపడుతున్నారు.టవర్ ఏలో 456 ప్లాట్లు ఉన్నాయని తెలిపారు. ఫ్లాట్‌లలో సంవత్సర కాలంగా నివసిస్తున్నా కూడా వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. ఎన్ఎస్ఎల్ కంపెనీ తక్షణమే ఎన్ఎస్ఎల్ యాజమాన్యం జోక్యం చేసుకొని మాకు ఒప్పందం ప్రకారం ఇచ్చిన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్వీ రమణ, డాక్టర్ వెంకటేష్,విజయ్, రాము,ముతాల సురేంద్ర, నాగు వెంకటేష్ రావు, పురోషోత్తం,జితేంద్ర, మంజుల,సత్యవాణి, సుజాత, పుష్ప,స్వప్న, ప్రతిభ,రూప,ప్రత్యుష ఫ్లాట్ యాజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాలెడ్జ్ సిటీలో అగ్ని ప్రమాదం

రాయదుర్గం: రాయదుర్గం నాలెడ్జ్ సిటీ సత్వా ఎలిగ్జిర్ భవనం ఐదో అంతస్తులోని డిస్ట్రిక్ట్ 150 బార్ అండ్ రెస్టారెంట్ కిచెన్‌లో శనివారం తెల్లవారుజామున వంట గ్యాస్ లీకై పేలుడు సంభవించింది. శనివారం సెలవు కావడంతో రాత్రి విధుల ఉద్యోగులు ఇళ్లకు వెళ్లిపోవడంతో ప్రమాదం తప్పింది. రంగారెడ్డి జిల్లా డీఎఫ్ఓ ఖాజా కరీముల్లా, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. 4, 5 అంతస్తుల్లో ఆరా క్లబ్ ఆధ్వర్యంలోని డిస్ట్రిక్ట్ 150 బార్ అండ్ రెస్టారెంట్ ఉంది. శనివారం ఉదయం 5.30కు ఐదో అంతస్తులోని రెస్టారెంట్ కిచెన్‌లో భారీ శబ్దంతో పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. నాలుగో అంతస్తుకు వ్యాపించాయి. మాదాపూర్, వట్టినాగులపల్లి, కూకట్‌పల్లి నుంచి వచ్చిన అగ్నిమాపక శకటాలతో 25మంది సిబ్బంది మంటలు అదుపు చేశారు. పేలుడు జరిగిన కిచెన్ పక్కనున్న సత్వా ఓర్‌వెల్–2 భవనం రెండు, మూడు అంతస్తులు దెబ్బన్నాయి. రెండో అంతస్తులోని ఇద్దరు ఉద్యోగులు గాయపడ్డారు. ప్రాంతీయ అగ్నిమాక అధికారి హరినాథ్‌రెడ్డి ప్రమాద స్థలిని పరిశీలించారు.

ఆదుకున్న బ్రాంటో స్కైలిఫ్ట్: అగ్నిమాపక సిబ్బంది పైకి వెళ్లగా శిథిలాలుదారులకు అడ్డు పడడంతో లోపలికి వెళ్లడం వీలుకాలేదు. బ్రాంటో స్కైలిఫ్ట్‌లో పైకి వెళ్లి మంటలు అదుపు చేశారు.

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆర్థిక భరోసా

కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 21(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం లోని అల్లాపూర్ డివిజన్ 116 ప్రాంతానికి చెందిన జైనథ్ సుల్తానా, షేక్ గౌస్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరఖాస్తూ చేసుకోగా రూ.32,500 లు చెక్కు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును బండి రమేష్ చేతుల మీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అస్లాం,రాజేందర్ ,కిట్టు ,నరేందర్, అరుణ్, పర్వేజ్, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

REDMI NOTE 12 PRO+ 5G
DECCAN VISION
21/12/2024 12:16

మసీద్ లో 8 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు

కూకట్‌పల్లి, డిసెంబర్ 21(వాయిస్ టుడే) బాలానగర్ సీఐ నర్సింహా రాజు నెత్రుత్వంలో ఇటీవల నిర్వహించిన ప్రార్థన మందిరాలలో సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఫిరోజ్గూడ లోని జామియా మసీద్ ఇ– అన్వర్ఉఇస్లాం వారు సమాజ భద్రతలో భాగంగా 8 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం సీఐ నర్సింహా రాజు సెక్టార్ ఎస్ఐ సుభాష్ తోకలసి వాటిని ప్రారంభించారు మసీద్ పెద్దలను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రార్థన మందిరాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమేనని తెలిపారు. ప్రార్థన మందిరాలు తరచుగా పెద్ద సమూహాలను ఆకర్షిస్తాయన్నారు, ముఖ్యంగా మతపరమైన పండుగల సమయంలో, ఇవి అధిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు కావునా భద్రత కీలకమని సూచించారు. అంతేకాక సమాజ భద్రతలో భాగంగా ప్రతి మతానికి చెందిన ప్రార్థనా మందిరాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, సుధాకర్ రెడ్డి, మసీద్ పెద్దలు ఏం.డి. బాషా, షార్ఫుద్దీన్, ఇలియాజ్, మాసూద్ అహ్మద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అమిత్ షాపై కేసు నమోదు చేయాలని అంబర్పేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టిన వి హనుమంతరావు

అంబర్ పేట:– డిసెంబర్ 21బీ(వాయిస్ టూ డే): భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు తలుచుకుంటే ఏమీ రాదన్న అమిత్ షాపై కేసు నమోదు చేయాలని అంబర్పేట ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసారు. అమిత్ షాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నినాదాలతో అంబర్పేట్ పోలీస్ స్టేషన్ ముందు కార్యకర్తలతో కలిసి బైఠాయించారు. అనంతరం విహెచ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాజ్యాంగ నిర్మాత కి అవమానం జరిగిందని, వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని మరియు దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్.లక్ష్మణ్ యాదవ్, టి.పి. సి.సి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు షంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ పులి జగన్, రామ్మోహన్, శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ రావుల సుధాకర్ ,కృష్ణ గౌడ్, సుధాకర్, షేక్ జమీర్, ఫరీద్, లక్ష్మణ్,సందీప్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజ్ కిరణ్ శ్రీనివాస్ రెడ్డి, శాంతమ్మ, రాకేష్ ,మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ లో వాటర్ సమస్యలు పరిష్కరించాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎండి ని కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ లో సమస్యలు పరిష్కరించాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎండి అశోక్ రెడ్డి ని రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు శనివారం కలిసి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శివరేజ్, మంచినీటి సమస్యపై ఎండి తో చర్చించి అదేవిధంగా కొత్త పనుల గురించి డివిజన్లో అభివృద్ధి పనుల కొరకై బాలకృష్ణ నగర్, రామశంకర్ నగర్,శ్రీనగర్ కాలనీ లో పలు అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరి చేయవలసిందిగా ఆమె కోరినట్లు పేర్కొన్నారు.

మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వ స్కీములు అందిస్తుంటే.. ఎంఐఎం పార్టీ నాయకులు డబ్బా కొట్టుకోవడం ఏంటి....?

కాంగ్రెస్ పార్టీ అంబర్పేట్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు హుసాముద్దీన్

హైదరాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి):– వంట చేసేవాడు ఒకడైతే వడ్డించేవాడు ఇంకొకడు అన్నట్లుంది ఎంఐఎం పార్టీ నాయకుల పనితీరని కాంగ్రెస్ పార్టీ అంబర్పేట్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు హుసాముద్దీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇందిరమ్మ మహిళా శక్తి తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు అందజేయనుంది. ఇదే ఆసరాగా చేసుకొని హైదరాబాద్ అంబర్పేట్ అసెంబ్లీ లో ఎంఐఎం పార్టీ నాయకులు కనీసం ప్రోటోకాల్ పాటించకుండా, పాంప్లెట్ కవర్ పై ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ ముఖ్యమైన వ్యక్తుల ఫోటోలను తొలగించి,ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ,ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల,ఇతర నాయకుల ఫోటోతో కూడిన పాంప్లెట్లు పంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం ద్వారానే ఈ స్కీం వచ్చిందని, మైనార్టీలపై బోడి పెత్తనం చలాయించడం సిగ్గుచేటని,మరోసారి ఎంఐఎం పార్టీ ఇలాంటి వ్యవహారాలు చేస్తే మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సహించరని అంబర్పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హుసాముద్దీన్ ఎంఐఎం నాయకులపై మండిపడ్డారు.

దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలి

ధర్మ సమాజ పార్టీ కన్వీనర్ భవాని శంకర్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 వాయిస్ టుడే: ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం డిఎస్పి కన్వీనర్ భవాని శంకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆహ్వానించిన దేశ హెూంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అలాగే దేశ ప్రధాని మోడీకి దేశం పట్ల దేశ ప్రజల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేశారు.

ఏసుక్రీస్తు ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన శాంతి దూత

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సెమీక్రిస్టమస్ వేడుకలలో చందానగర్ డివిజన్ పరిధిలోని పాస్టర్లు క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని పవిత్రమైన పండుగను చక్కటి వాతావరణంలో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా క్రిస్మస్ పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు కలిపించాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని మతాల వారి పండగలకు ప్రధాన్యతనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యానికి ప్రతీకగా ముందుకు వెళున్నారని, క్రైస్తవులకు క్రిస్టమస్ కానుకలు అందించామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి పేద వారికీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి మరియు పాస్టర్లు ఆంటోనీ, ఏలీయా, డేనియల్, కరుణాకర్, మోసెస్, సునీల్, నటానిల్ మరియు క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 22 డిసెంబరు 2024

మంత్రి కొండ సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర దేవాదాయ పర్వరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి పై,అదేవిధంగా దేవస్థాన కళ్యాణ కట్టలో పనిచేయుచున్న నాయి బ్రాహ్మణులను దేవస్థానం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ యాదగిరిగుట్ట నాయి బ్రాహ్మణుల సోదరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు మంత్రివర్యులు సురేఖ గారికి వినతి పత్రం అందజేశారు.దేవస్థాన కళ్యాణకట్టలల్లో పనిచేయుచున్న 96 మందిలో,63మంది పురుషులు,,33 మంది మహిళలను ఆలయ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి. వారికి ఉచిత వైద్య సదుపాయాలు, ఆరోగ్య బీమా,జీవిత భీమా కల్పించాలని కోరారు.

National Mart
STYLE MART
India Ka FASHION
India Ka HYPERMART
DAIRY

హన్మకొండలో నేషనల్ మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

హాజరైన మేయర్ గుండు సుధారాణి

హన్మకొండ (వాయిస్ టుడే) డిసెంబర్ 21: తెలంగాణలో ప్రముఖ రీటైల్ చైన్లలో ఒకటైన నేషనల్ మార్ట్ తన 12వ స్టోర్‌ను శనివారం నాడు హన్మకొండ లో ప్రారంభించింది. ఈ కొత్త స్టోర్ 40 వేల చదరపు అడుగుల్లో విస్తరించింది. ఈ స్టోర్ వరంగల్ జిల్లా, ఇతర ప్రాంతాల ప్రజలకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు నేషనల్ మార్ట్ నిబద్ధతకు ఇది నిదర్శనం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై, స్టోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇంకా, వరంగల్‌లోని జీడబ్ల్యుఎంసీ మేయర్ గుండు సుధారాణి, 50వ డివిజన్ కార్పొరేటర్ ఎన్. కవితాకిషన్, స్థానిక పెద్దలు, వ్యాపారవేత్తలు, ఇతరులు హాజరయ్యారు.

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రిటైల్ రంగం వృద్ధి, స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాని సానుకూల ప్రభావంపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హన్మకొండలో నేషనల్ మార్ట్ 12వ స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఇది నేషనల్ మార్ట్ కు ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమే కాదు, తెలంగాణలో పెరుగుతున్న రిటైల్ ల్యాండ్ స్కేప్ కు ప్రతిబింబం. నేషనల్ మార్ట్ లాంటి రిటైల్ స్టోర్ల విస్తరణ స్థానిక యూవత కు ఉపాధిని కల్పిస్తుంది,ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది, మన పౌరులకు సౌలభ్యాన్ని తెస్తుంది. నేషనల్ మార్ట్ లో కొనసాగుతున్న విజయానికి నేను వారిని అభినందిస్తున్నాను. రాబోయే సంవత్సరాల్లో వారు ఇంకా గొప్ప విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.ఈ సందర్భంగా నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ మాట్లాడుతూ "హన్మకొండలో ఈ కొత్త స్టోర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందనీ,మా ప్రధాన లక్ష్యం షాపింగ్ ను సులభతరం, సరసమైనదిగా చేయడం, ఒకేచోట విస్తృతమైన ఉత్పత్తులను అందించడం. మా కస్టమర్లు తమ బడ్జెట్‌కు తగిన ధరల వద్ద వారికి అవసరమైన అన్నింటినీ కనుగొనాలని మేము కోరుకుంటున్నాము" అని తెలిపారు. నేషనల్ మార్ట్ వారి కొత్త ఔట్ లెట్ కిరాణా వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, దుస్తులు, గృహోపకరణాల వరకు విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తుంది, షాపింగ్ అవసరాలకు వన్-స్టాప్ గమ్యాన్ని అందిస్తుంది. ఈ కొత్త స్టోర్ తో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ, కస్టమర్లకు సంతృప్తికరమైన ప్రయాణాన్ని కొనసాగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది అని అయన అన్నారు.

చిరువ్యాపారులకు బిజెపి అండగా ఉంటుంది

తొర్రూరు, డిసెంబర్ 21 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలో స్థానిక మేన్ రోడ్డు లో గత 40 సంవత్సరాలనుండి ప్రధాన రహదారి ప్రక్కన గుమ్చిలు, డబ్బాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను ఖాళీ చేయించేందుకు కొంత మంది వ్యక్తులు కుట్రలు పన్నుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సంబంధిత డబ్బా వ్యాపారాలకు మద్దతుగా బిజెపి ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం రోడ్డు వెడల్పులో సగం పైగా స్థలం కోల్పోయిన డబ్బాల వ్యాపార సముదాయాన్ని బిజెపి నాయకులు పరిశీలించారు. గత నలభై సంవత్సరాలనుండి వ్యాపారం చేసుకుంటున్న చిన్న వ్యాపారస్తులు వీధిన పడే దుస్థితి నెలకొందని అన్నారు. సుమారు 22 డబ్బాలు తొలగించే ప్రయత్నం ఎవరైనా చేస్తే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.గత నలభై ఏళ్లు గా రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు డబ్బాలను నమ్ముకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు అని,ఈ డబ్బాలను తొలగిస్తే వారు సర్వం కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డున పడి వారి జీవితాలు ఛిద్రం అయ్యే దుస్థితి నెలకొంటుంది అని, ఎమ్మెల్యే గారు,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేసి ఆదుకోవాలని లేని యెడల బీజేపీ నేతృత్వంలో ఉద్యమానికి స్వీకారం చుట్టి వారికి మద్దతుగా పోరాడుతామని, చిరు వ్యాపారులను బెదిరింపు లకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు నడిగడ్డ సందీప్ పాల్గొన్నారు.

విద్యతోపాటు విద్యార్థులు క్రీడారంగంలో రాణించి జాతీయస్థాయిలో తెలంగాణ రాష్టానికి గుర్తింపు తేవాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్

MINISTER'S CUP - 2024 TOURN
YADADRI BHUVANAGIRI DISTRICT

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యతోపాటు విద్యార్థులు క్రీడారంగంలో రాణించి జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపు తేవాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న

సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ భువనగిరి యాదాద్రి భువ నగిరి జిల్లా నందు నిర్వహించారు. యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) గంగాధర్, జిల్లా పరిషత్ సి. ఇ. ఓ. శోభరాణి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తి పాల్గొన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) శ్రీ కె. గంగాధర్ మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక, శారీరకదృఢత్వాన్ని పెంపొందించడానికి క్రీడలు కూడా ముఖ్యమని విద్యా ర్థులకు గుణాత్మక విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా సదుపాయాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తుందన్నారు. విద్యతో పాటు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించి లబ్ది పొందాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులు భవిష్యత్తులో విద్య, ఉపాధిల్లో రిజర్వేషన్లు పొందవచ్చన్నారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తు ఇంకా ఎన్నో పథకాలను సాధించాలని ప్రతి క్రీడలో ను ఎన్నో మెలుకువలు నేర్చుకొంటూ ప్రగతి పదం లో మన యాదాద్రి- భువనగిరి జిల్లా పేరు ని నలదిశాల వ్యాపించేలా కష్ట పడి ముందుకు సాగాలని కోరారు.భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవెజ్ చిస్తి మాట్లాడుతూ క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలి అని కోరారు. జిల్లా పరిషత్ సి ఇ. ఓ. శోభారాణి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి, రాష్ట్ర స్థాయి లోను, జాతీయస్థాయిలోను పేరు తేవాలని కోరారు.కబడ్డీ(మెన్), వాలీబాల్(బాలురు), బాస్కెట్బాల్ (మెన్), హ్యాండ్బాల్ (బాలికలు)17న కబడ్డీ(మెన్) వాలీబాల్(బాలికలు), బాస్కెట్బాల్(ఉమెన్), హ్యాండ్ బాల్(బాలురు), బేస్బాల్, 18న ఫుట్ బాల్(మెన్, ఉమెన్) రెజ్లింగ్, సైక్లింగ్,ఆర్చరీ, లాన్టెన్నీస్, చెస్, యోగా, నెట్ బాల్, 19న ఖోఖో(మెన్, ఉమెన్), అట్యా పాట్యా, రోయింగ్, షూటింగ్, స్క్వాష్, కనోయింగ్ అండ్ కాయాకింగ్,బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్, 20న పారాగేమ్స్- అథ్లె టిక్స్, స్టాండింగ్ వాలీబాల్, క్రికెట్, వీల్ చైర్ బాస్కెట్బాల్, సైక్లింగ్,బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నీస్, కరాటే, జూడో, ఉష, సెపక్ తక్రా, తైక్వాండో,బాక్సింగ్, కిక్ బాక్సింగ్, స్విమ్మింగ్,వెయిట్ లిఫ్టింగ్, పవన్లిఫ్టింగ్, సాఫ్టేబల్. హాకీ, అథ్లెటిక్స్ (ఓపెన్ టూ ఆల్)మొదలకు క్రీడాలు నిర్వహించడం.టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్, సీవోఈ- బాలుర, భువనగిరి కబడ్డీ(మెన్), వాలీబాల్ (బాలురు), ఖో - ఖో (బాలికలు) ఫైనల్ గేమ్స్ ఉతక్కాంట భరింతంగా, పోటా పోటీనా, నిర్వహించడం జరిగింది. వివిధ క్రీడల పి. డి లు, పి.ఇ.టీ లు వివిధ సాంస్కృతిక కళ్ళకారులు విద్యార్థిని, విద్యార్థులు, యువకులు 600మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు గెలుపొందిన క్రీడాకారులకు పార్టీసీపీటేషన్ సర్టిఫికెట్, మెరిట్ సర్టిఫికెట్ లు, షిల్డ్ లు, మెమోంటస్ లు, మెడల్స్‌లు, అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో భువనగిరి మునిసిపల్ కమీషనర్ రామాంజనేయులు, యువజన మరియు క్రీడల అధికారి ధనుంజయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

క్రిస్మస్
వేడుకలు
తేది: 21-12-2024

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 21 వాయిస్ టుడే : తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి , కమిషనర్ పి శాంతి కుమార్ తో కలిసి ప్రప్రథమంగా మున్సిపాలిటీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కార్యాలయాన్ని సుందరంగా అలంకరించి పాస్టర్స్ కృపాల్. నిరీక్షణ రావు తో కలసి ప్రత్యేక ప్రార్ధనలు పాటలతో ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక భజనలు చేశారు క్రిస్మస్ కేకులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియ జేసుకున్నారు. తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రప్రథమంగా క్రిస్మస్ వేడుకలను జరపడం ఎంతో సంతోషంగా ఉందని పాస్టర్స్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామని తొలిసారిగా మున్సిపల్ కార్యాలయంలో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గజానంద్, గుగులోత్ శంకర్, నాయకులు జై సింగ్, కర్నె నాగరాజు, పీర్ల జంపా, కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత, మేనేజర్ కట్ట స్వామి, వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

THE MAN WHO KNEW INFINITY
DEPARTMENT

తొర్రూరు, డిసెంబర్ 21 వాయిస్ టుడే : మనిషి దైనందిన జీవితం గణితంతో ముడిపడి ఉందని, గణితంలో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పై మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభతరం అవుతుందన్నారు. లెక్కల్లో రాణిస్తే పోటీ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు. గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శాంతి కుమార్, వాళ్యనాయక్. అంజుమ్ ఆరా. రజిత, వెంకన్న, విజయ్, శారద,రాధికతో పాటు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా వెంటనే ఇవ్వాలి

తొర్రూరు , డిసెంబర్ 21 వాయిస్ టుడే : రాష్ట్రంలోనిపంటలు పండిస్తున్న రైతాంగానికి రైతు భరోసా ఇస్తానని చేసిన హామీని నిలబెట్టుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఉడుగుల రాములు అన్నారు. శనివారం తొర్రూరు లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే రెట్టింపు రైతు భరోసాలు ఇస్తానని ఎన్నికలలో వాగ్దానం చేసే అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తుందని అన్నారు. రైతాంగానికి యాసంగి పంటకు బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా అనేక ఆంక్షలు విధిస్తున్నాయని ఆరోపించారు. విధి లేని పరిస్థితులలో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక రెడ్డికి అప్పులు తెచ్చుకుంటే సరైన పంట రాక వ్యవసాయాన్ని రైతులు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎకరానికి 5000 సహాయం చేస్తే నేటి ప్రభుత్వం సంవత్సరం గడిచిన రూపాయి కూడా రైతు ఇవ్వకపోవడం కాలయాపన చేయటం రైతాంగం పట్ల ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి జొక్కుల యాకయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుఇంకా పూర్తి కాలేదని అన్నారు. సంచుల కొరత హమాలీల కొరత రవాణకు లారీల సమస్య ఉండటం వల్ల గత 15 రోజుల నుండి రైతాంగం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే రైతాంగ సమస్యలపైపోరాటాన్ని తీవ్రతరం చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య,దొడ్ల కేశవులు పాల్గొన్నారు.

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

కాంగ్రెస్ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

వరంగల్ (వాయిస్ టుడే) డిసెంబర్ 21: పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి బిజెపి నాయకులు అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎస్సీ సెల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర గారి ప్రితం ఆదేశాల మేర శనివారం నాడు అమిత్ షా దిష్టిబొమ్మ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ విగ్రహనీకి అయన పాదాలకు నమస్కారం చేసి తన పదవికి రాజీనామా చేస్తూ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణుకంట్ల శివకుమార్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్ను వివేక్, బొబ్బిలి, బొట్ల ప్రసాద్, కలకోట్ల యాకూబ్, వెంకటాద్రి. 41వ డివిజన్ అధ్యక్షుడు సన్నీ, , దాసరి రాజేష్, కేశాపాక రాజేష్ బాబు. మరియు వరంగల్ తూర్పు ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు

వరల్డ్ వైస్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

వరంగల్ (వాయిస్ టుడే) డిసెంబర్ 21: వరల్డ్ వైస్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు వినియోగదారులకు అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. నగరంలోని శివనగర్ లో నిర్వహించిన ఈ సదస్సులో వినియోగదారులు మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వినియోగదారుల హక్కుల గురించి, మరియు సమస్య వస్తే వినియోగదారుల ఫోరంలో కేసు ఎలా వేయాలి అనే విషయాన్ని వారికి వివరంగా తెలియజేయడం జరిగింది. ఇతర కేసుల విషయాలను కూడా వారికి ఉదాహరణలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు అడిగిన వివిధ ప్రశ్నలకు సంస్థ సభ్యులు వివరంగా సమాధానాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బోనగిరి రాజన్న, డివిజన్ అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ విట్టల్, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లోఉత్తమ ప్రతిభ కనబర్చాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ (వాయిస్ టుడే) డిసెంబర్ 21: ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శనివారం నాడు వరంగల్ ఓ సిటీ స్టేడియం లో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6000 మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ నెల 27న రాష్ట్ర స్థాయి ఖో ఖో వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండర్డ్స్ కు తగ్గట్టుగా ప్రతిభా కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ... క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు.

ఖో ఖో కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ హ్యాండ్ బాల్ నెట్ బాల్ బేస్ బాల్ బాస్కెట్బాల్ తదితర క్రీడాంశాలలో జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడా కారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితం అంటే..భయం వీడాలి

వరంగల్ (వాయిస్ టుడే) డిసెంబర్ 21: గణిత శాస్త్రం అంటే విద్యార్థులు భయం వీడాలని గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వై.వెంకటేశ్వర రెడ్డి కోరారు. వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ పెరిక వాడలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి వారికీ బహుమతులను అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ఆకట్టుకున్నాయి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు పెరుమాండ్ల సాంబమూర్తి, కొండా యాదగిరి, కల్పన మాట్లాడుతూ.. గణిత శాస్త్ర జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లోని అంతర్లీన శక్తులను బయటికి తీసేలా కార్యక్రమాలను నిర్వహించిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడైన వై వెంకటేశ్వర్ రెడ్డిని అభినందిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

నాడు కార్పొరేషన్లో విలీనం చేసుకున్న 8 గ్రామాలే అభివృద్ధికి నోచుకోలేదు

కొత్తగా 6 గ్రామాలను కార్పొరేషన్లో కలపడం ఎందుకు

ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాము: బిజెపి కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్

కరీంనగర్ డిసెంబర్ 21(వాయిస్ టుడే)కరీంనగర్ నగరపాలక సంస్థలో గతంలో విలీనం చేసుకున్న 8 గ్రామాలు నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు, కొత్తగా ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడం అన్యాయమని, ఈ విషయంలోప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తున్నామని బిజెపి కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ కొత్తగా 6 విలీన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం పెట్టాలని మాట్లాడారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలు పూర్తిస్థాయిలో నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీసం స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. గతంలో విలీనమైన గ్రామాల్లో ప్రస్తుత డివిజన్లో ప్రత్యేక నిధులు కేటాయించి , ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసిన తర్వాతే కొత్తగా గ్రామాల విలీనం చేయాలన్నారు.

పదవున్న లేకున్నా ప్రజలతో ఉంటా.. ప్రజల్లో ఉంటా..

సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది

మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలి

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: పదవి అనేది శాశ్వతం కాదని పదవున్నా.. లేకున్నా.. ప్రజలతో ఉంటా.. ప్రజల్లోనే ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ధర్మారెడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల మరియు దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందచేసారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు. సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలాఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సంగెం,గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణకు రైతుల సహకారం ఎంతో ఉందని, వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు. భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన మీ అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు. అందుకోసమే నియోజకవర్గంలో ఉచితంగా కుట్టుమిషన్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. అందుకు సహకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మీకిచ్చిన కుట్టు మిషన్లతో మీ కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగ ఉండేలా పనిచేసుకోవాలని మహిళలకు సూచించారు. త్వరలోనే మిగిలిన గ్రామాల మహిళలకు కుట్టు మిషన్లు అందచేస్తామన్నారు. అదేవిధంగా ఆత్మకూరు, గీసుగొండ, సంగెం మండలాలలో కూడా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తామని హామినిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని అన్నారు. మీ అందరి దీవెనలతో గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారు. అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజాపాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారన్నారు. మీ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. సంవత్సర కాలం కాంగ్రెస్ పాలన మళ్లీ 5 ఏండ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ, పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కష్టాలు వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటా...

సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ పిల్లలమర్రి రవీందర్..

ఓరుగల్లులో మజ్దూర్ యూనియన్ విజయోత్సవాలు..

డివిజన్ సెక్రటరీ రవీందర్ కు ఘనా స్వాగతం పలికిన రైల్వే కార్మికులు.

వరంగల్ రైల్వే స్టేషన్లో కార్మికులకు వసతులు కల్పించాలి

వరంగల్ (వాయిస్ టుడే) డిసెంబర్ 21: కార్మికులకు కష్టాలు వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటానని సౌత్ సెంట్రల్ రైల్వే సికిందరాబాద్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ అన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ కు సెక్రెటరీగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై శనివారం నాడు తొలిసారి వరంగల్ కు అయన వచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ కాజీపేట బ్రాంచ్ కార్మికులు రవీందర్ కు ఘనా స్వాగతం పలికి గజమాల, పుష్పగుచ్చాలు శాలువాలతో సన్మానించారు.

మజ్దూర్ యూనియన్ గెలుపు లో కీలక పాత్ర పోషించి తన చాణక్యత ప్రదర్శించిన మాట విదితమే. గుర్తింపు సంఘం సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల్లో తన శక్తినంత దారపోసి సికింద్రాబాద్ డివిజన్ లోని అన్నీ రకాల కార్మికులను ఏకం చేసి మాజ్దూర్ యూనియన్ కు అఖండ విజయం అందించిన నాయకుడు పి రవీందర్ అని అందుకే మద్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శంకర్ రావు, జోనల్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్ లు రవీందర్ కృషి, చాణక్యతను గుర్తించి మళ్లీ మూడు సంవత్సరముల పాటు డివిజన్ సెక్రెటరీగా పి రవీందర్ గారికి ఏకగ్రీవంగా పట్టం కట్టారని కార్మిక సంఘం నాయకులు కొనియాడారు. అనంతరం వరంగల్ కి విచ్చేసిన పి రవీందర్ ను వరంగల్ కాజీపేట యూనియన్ నాయకులు కలిసి పలు సమస్యలను వివరించారు. అందులో ముఖ్యంగా శివనగర్ నుండి వరంగల్ ఒకటవ నెంబర్ ప్లాట్ పారం, ఫుట్ ఓవర్ బ్రిడ్జిని త్వరితగతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.. కార్మికులకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని కోరారు. పి రవీందర్ మాట్లాడుతూ ఎలక్షన్స్ టైంలో వచ్చి వెళ్లే నాయకుడిని తను కాదని ఎల్లప్పుడు కార్మికులకు అందుబాటులో ఉంటానని డివిజనల్ రైల్వే మేనేజర్ తో మాట్లాడి ఫుట్ ఓవర్ బ్రిడ్జి పార్కింగ్ స్థలం కార్మికుల ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట బ్రాంచ్ సెక్రటరీ ఆర్. సమ్మయ్య వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ యుగంధర్ చైర్మన్ రాజు ఆఫీస్ బేరర్స్ జి రాజు ప్రశాంత్ సదాశివ్ యూత్ ప్రెసిడెంట్ ముత్యాల విజయ్ రఫీ అక్బర్ యూత్ కన్వీనర్ రాజ్ కుమార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గణితాన్ని భయపడకుండా సులువుగా తీసుకోవాలి

దర్గా ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: విద్యార్థులు గణితాన్ని భయపడకుండా సులువుగా తీసుకొని నేర్చుకుంటే సులభంగా అర్థం అవుతుందని.. గణిత నైపుణ్యాలలో రాణించినవారు అన్ని సబ్జెక్టులలో రాణిస్తారన్నారని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) డి.వాసంతి తెలిపారు. శనివారం కాజీపేట (జాగీర్) దర్గా పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డీఈవో డి.వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన గణిత ఎగ్జిబిట్స్ ను తిలకించి విద్యార్థులను ప్రోత్సహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అభినందించారు. తదుపరి ఎగ్జిబిట్స్ లో రాణించిన విద్యార్థులకు డిఈఓ వాసంతి బహుమతులను అందజేశారు. ఈ సమావేశానికి గణిత అష్టవదాని డా.అడ్లూరి నరసింహమూర్తి, పూర్వ కరీంనగర్ డీఈవో యన్.రామేశ్వర్ రాజు లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణిత మెలకువలను తెలియజేస్తూ నిత్యజీవితంలో మనం చేసే పనుల్లో గణితం ఉందని.. వాటి ప్రక్రియలను మనకు తెలియకుండానే వాడుతున్నామని, వాటిని గుర్తించి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తే ఎంతో రాణిస్తారన్నారి తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంఓ శ్రీనివాసరెడ్డి, డీఎస్ఓ శ్రీనివాస స్వామి, హనుమకొండ జిల్లా గణిత ఫోరం అధ్యక్షులు తౌటం భాస్కర్, పూర్వవిద్యార్థి కవి, రచయిత యస్. రాజమోహన్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కాజీపేట మండలం గణిత ఫోరం అధ్యక్షులు బి.సతీష్ పాల్, గణిత ఉపాధ్యాయుడు ఎన్.రాజు, యుపిఎస్ ప్రధానో పాధ్యాయులు మగ్బుల్ హుస్సేన్, ఉపాధ్యాయులు యం.సుమలత, బి.సునీత, టి. రాంగోపాల్, వేణుగోపాల్ రెడ్డి, ఎస్.రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ మెట్టు రామలింగేశ్వర ఆలయంలో అయ్యప్ప మాలధార పూజలు

హనుమకొండ, వాయిస్ టుడే: కాజీపేట మండలం మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర ఆలయంలో శనివారం అయ్యప్ప మాలధారులు ఇరుముడి ధరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములు శబరిమళ యాత్రకు తరలివెళ్లారు. మండల దీక్షలు చేసి శబరిమళ అయ్యప్ప క్షేత్రానికి వెళ్లిన స్వాములు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి ఇరుముడితో వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకుని శబరిమళ యాత్రను విజయవంతంగా ముగించుకుని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శ్రీను, దండిగం సతీష్ కుమార్, యాకయ్య, శివశంకర్ పల్లపు నర్సింగ్, వల్ల కుమారస్వామి, వంశీ పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

–షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి

హనుమకొండ, వాయిస్ టుడే: కేంద్ర హెూంమంత్రివర్యులు అమిత్ షా నిండు పార్లమెంట్ లో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం కాజీపేటలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని అమలు చేసే పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించిన మహానుభావుడిని నిండు పార్లమెంటులో అవమానించడం అమిత్ షా కు తగదని మనోహర్ హెచ్చరించారు. అంబేద్కర్ పెట్టిన బిక్ష వల్లనే ఈరోజు ఎంపీగా గెలిచి గత పది సంవత్సరాలుగా మంత్రి పదవి హెూదాలో ఉంటున్నాడని అన్నారు. రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే ఎన్నికలలో గెలిచి మంత్రి పదవిని అనుభవిస్తున్నాడన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్ళుటలో కేంద్ర ప్రభుత్వము విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయుట కొరకే అంబేద్కర్ ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కాలరాయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలందరికి క్షమాపణ చెప్పాలని, లేనియెడల అమిత్ షా గారి దిష్టిబొమ్మలు రాష్ట్ర వ్యాప్తంగా దగ్ధం చేస్తామని హెచ్చరిస్తున్నామని మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, అగ్రవర్ణ పేదలు పాల్గొని అంబేద్కర్ కు నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేస్తూ అంబేద్కర్ ను ఎవరు అవమానపరిచిన ఊరుకునేది లేదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాజారపు యాదగిరి, మల్లేష్, మాధవరెడ్డి, ధనరాజ్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు బొడ్డు దేవయ్య, బట్టు సమోధర్, కోంద్ర తిరుపతి, రామగిరి శ్రీనివాస్, బొబ్బిలి రవి, జవాజి నరేందర్, సామేలు, మోహన్ రావు, మల్లయ్య, పొలిమేర గోపి, నాగరాజు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సంధర్షణ

కరీంనగర్ డిసెంబర్ 21(వాయిస్ టుడే)జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ గారి ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్ మరియు శిశుగ్రహాలను సందర్శించారు చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువు కుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు బాలసదన్, శిశు గృహాలలోని వంట మరియు ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు ఈ సందర్భంగా శిశు గృహాలో ఉన్న పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశు గృహము తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, పిల్లలకి అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి వెంటనే చికిత్స చేపించాలని కోరారు పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించ వలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఇట్టి కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, బాలసదన్ మరియు శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

మంచాల తిరుపతి మరణం తీరనిలోటు

సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు మంచాల వెంకటస్వామి

భీమదేవరపల్లి, వాయిస్ టుడే డిసెంబర్ 21: మంచాల తిరుపతి మరణం తమ కుటుంబం తో పాటుగా సిపిఐ పార్టీకి తీరని లోటని తిరుపతి సోదరుడు, వంగర మాజీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకులు మంచాల వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు మంచాల తిరుపతి సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం వంగరలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచాల తిరుపతి మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అరకాల అజయ్ కుమార్ మాట్లాడుతూ మంచాల తిరుపతి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బిజిగిరి శ్రీనివాస్ , సిపిఐ హనుమకొండ కరీంనగర్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మర్రి వెంకటస్వామి జెఏసి నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి దేగల సారయ్య రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి సీనియర్ జర్నలిస్టులు తాళ్లపల్లి సురేందర్ కొలుగురి శ్రీనివాస్ మాడుగుల రాజకుమార్ రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

బలపం పట్టిన డిఈఓ సోమశేఖర్ శర్మ

కస్తూర్బా విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో స్పెషల్ క్లాస్లు

విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై ఆరా

కస్తూర్బా పాటశాలలోని వంటశాల, స్టోర్ గది సందర్శన

ముదిగొండ మండలం డిసెంబర్ 21 వాయిస్ టుడే : విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి సోమ శేఖర్ శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జెడ్పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు.విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు బోదిస్తున్న అంశాలపై ఆరా తీశారు.ప్రత్యేకంగా 9వ,పదవ తరగతి విద్యార్థులకు బలపం పట్టి బోధన చేశారు, అలాగే పాటశాల ఆవరణలోని టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా సమ్మెలో కస్తూర్బా పాఠశాల టీచర్లు ఉన్నందున కస్తూర్బా విద్యార్థినులు క్లాస్లు మిస్స్ అవ్వకుండా మండల విద్యాధికారి రమణయ్య, న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మైత్రి, ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కస్తూర్బాలోని విద్యార్థినులకు సబ్జెక్టుల వారీగా బోధన చేయాలని న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి రమణయ్య తదితరులు ఉన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సత్తుపల్లి ఆర్.సి, డిసెంబర్ 21 (వాయిస్ టుడే) రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల అంచనా విలువతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి తినేందుకు సరిపడా భోజనం, కట్టు కునేందుకు బట్టలు, ఉండటానికి ఒక చిన్న ఇల్లు ఉండాలని కోరిక ఉంటుందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలని గతంలో వైయస్సార్ హయంలో రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, నేడు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల కోసం ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఒకటి నిర్మిస్తామని, సుమారు 600 ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ లు నిర్మించడం జరుగుతుందని, నేడు కల్లూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు.

మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి, వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని మంత్రి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికి దశ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన

తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు.

వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల, మతాల కతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి గ్రామం నుంచి సేకరించిన దరఖాస్తులలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేపట్టామని, ఇప్పటి వరకు 21 లక్షల 17 వేల 734 మంది సర్వే పూర్తయిందని అన్నారు. డిసెంబర్ నెలాఖరులోపు సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని అన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గానికి గతంలో మంజూరై లబ్ధిదారులకు అందించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వీటి నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు అభద్రతా భావం తొలగించి, వారిలో విశ్వాసం కల్పించేందుకు తెలంగాణ భూ భారతి చట్టం 2024 ప్రవేశపెట్టామని అన్నారు. గతంలో పెండింగ్ ఉన్న 9 లక్షల సాదా బైనామా దరఖాస్తులకు ఇందిరమ్మ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. ప్రజల కోసం తయారు చేస్తున్న భూ భారతి చట్టం సభలో ఆమోదం జరిగే సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు అసెంబ్లీకి హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు.

కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని, అదే విధంగా రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల డిమాండ్ మేరకు నెల రోజులలో కల్లూరు మున్సిపాలిటీ మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఆరు నెలల గడవక ముందే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గర్వ కారణమని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా ఇండ్లు కేటాయించాలని ఎంపీ మంత్రిని కోరారు.

కార్యక్రమంలో లిసత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి నమూనా ఇండ్లు నిర్మించడం సంతోషకరమని అన్నారు. ప్రజా పాలన రావాలని ప్రజలు ఆశించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించారని, వారి రుణం తీర్చుకునే దిశగా పనిచేస్తామని అన్నారు. సత్తుపల్లిలో గిరిజన, గ్రామీణ ప్రజలు అధికంగా ఉంటారని, ఇక్కడ అధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మంత్రి ప్రత్యేక దృష్టి సాధించి అదనపు ఇండ్లు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కల్లూరు మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు.

కల్లూరు మండలంలో విద్యార్థులు చాలా బాగా చదువుతున్నారని, ఇక్కడ ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వసతి లేదని, ఇంటర్ పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని, కల్లూరు మున్సిపాలిటీగా తయారు చేయాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, కల్లూరు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నీరజ ప్రభాకర్, డి. ఆనంద్, సిడిసి ఛైర్మన్ కె. నరేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ జయపాల్, మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి, డిసెంబర్ 21 (వాయిస్ టుడే) పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ గారు కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ఖమ్మం, డిసెంబర్ 21 (వాయిస్ టుడే) బ్రెయిని స్టార్స్ స్కూల్ లో మ్యాథ్స్ ఎక్సపో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి గొప్ప గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఖమ్మం సహకార నగర్ లో కల బ్రెయినీ స్టార్స్ స్కూల్ లో మ్యాథ్స్ ఎక్సపో నిర్వహించటం జరిగిందని , విద్యార్థులలో సృజనాత్మకత, ప్రతిభ ఇటువంటి ఎక్స్పో లు దోహద పడతాయి అని కరస్పాండెంట్ జైనుల్ పాషా అన్నారు . విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం లో అధ్యాపకులు రేవతి, సునీత, నీలిమ, సంధ్య, శ్రీనివాసరావు,అశోక్, మధు, అబ్రార్ ,అరిఫ్ విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబడ్దార్

మంత్రి పొన్నంపై విమర్శలు మానుకోవాలి

జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు

కరీంనగర్ డిసెంబర్ 21(వాయిస్ టుడే)మంత్రి పొన్నం ప్రభాకర్ నిన్న బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గుర్రం వాసు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పారిపోలేదని కరీంనగర్ పార్లమెంటు పరిదిలో ఎక్కడైనా పోటీ చేసి గెలిచే దమ్ము ఉన్న వ్యక్తి అని నిరూపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. శాసనసభ లో కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మొదటిసారి అనే పదాన్ని ప్రస్తావించడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఆనాడు మొదటిసారి ఎంపీ గా గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్ గా, ఈనాడు మొదటిసారి ఎంఎల్ఏ గా గెలిచి ప్రభుత్వంలో కీలక మంత్రి గా మరియు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి ఇంచార్జి మంత్రిగా స్థానం పొందారు అంటే వారి పట్ల అధిష్టానానికి ఉన్న విధేయత, గౌరవం, గుర్తింపు అని అన్నారు. దీన్ని తోటి కరీంనగర్ బీసీ

KARIMNAGAR
MEDIA HALL

బిడ్డగా గర్వపడాల్సింది పోయి, అభినించాల్సింది పోయి ఓర్వలేని తనం తో విమర్శలు చేస్తున్నారన్నారు. ఎంపీ గా పొన్నం ప్రభాకర్ జిల్లాకి తిరుపతి రైలు, పాసుపోర్టు కేంద్రం, శాతవాహన యూనివర్సిటీ, కేంద్రీయ విద్యాలయం లాంటి అనేక అభివృద్ధి సాధించి పెడితే నాలుగు సార్లు గెలిచిన అని చెప్పుకొనే గంగుల కమలాకర్ ఈ నియోజకవర్గనికి ఒకటైన సాధించి పెట్టిందా అని ప్రశ్నించారు. బీసీ మంత్రిగా, పౌరసరఫరాల మంత్రిగా ఆనాటి ప్రభుత్వంలో గంగుల ఏ రోజైనా సొంతగా ఒక రివ్యూ కార్యక్రమం చెపిట్టిందా అని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి గా పొన్నం ప్రభాకర్ ముందుండి నాలుగు ఎంఎల్ఏ సీట్లు సాధిస్తే, జిల్లా మంత్రిగా గంగుల ఉన్న దాంట్లో నుండి నాలుగు కోల్పోయే పరిస్థితి తీస్కొచ్చారన్నారు. అధికారం కోల్పోయిన నిరాశ లో టిఆర్ఎస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే సోయి లేదన్నారు. ఇకనైనా ఇలాంటి విమర్శలు మానుకోకపోతే జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ లను, నాయకులను తిరుగనియకుండా యువజన కాంగ్రెస్ తరుపున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శులు తాల్లపెల్లి శ్రీకాంత్, ఊకంటి అన్వేష్, కరీం నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అఖిలేష్, మనకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి: నామాల ఆజాద్

ఖమ్మం, డిసెంబర్ 21 (వాయిస్ టుడే) ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు జనరల్ బాడీ సమావేశం. సమాజం మార్పు కోసం ప్రగశీల విద్యార్థులుగా విద్యార్థులను చైతన్యం చేస్తూ పోరాటాలు ఉధృతం చేయాలని పూర్వ పిడిఎస్యు నాయకులు రాయల రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం నందు పి డి ఎస్ యు ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రారంభించారు.

పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కెసిఆర్ ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయనటువంటి ఫీజు రేయంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కనీసం విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. వసతి గృహ విద్యార్థులు మెస్ చార్జీలు పెంచారు కానీ పాత బకాయిలు విడుదల చేయడంలో జాప్యం ఎందుకు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పే ప్రభుత్వం నేడు విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల సమయానికి అనుగుణంగా, విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సినటువంటి ప్రభుత్వం నేడు కనీసం ఆ వైపు చర్యలు తీసుకోకపోగా కనీసం విద్యార్థులందరికి ఉచిత బస్ పాసు అమలు చేయకపోవడం వారి వైఖరికి నిదర్శనం అన్నారు.జూనియర్ డిగ్రీ కళాశాలలో డ్రాప్స్ తగ్గించి నాణ్యమైన బోధన అమలు చేయడంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, గత ప్రభుత్వం హామీ ఇచ్చి తప్పుకుంటే కనీసం మీరు ఆ హామీని అమలు చేయకపోవడం సమంజసమేనా?

తక్షణమేరంగ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాల ద్వారానే, ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినయ్, శ్రీకాంత్, పృథ్వి, నాయకులు సందీప్, చంద్రశేఖర్, శ్రీను, యశ్వంత్, ప్రసాద్, అశోక్, సాదిక్, వెంకటేష్, త్రివేణి, సమీరా, తదితరులు పాల్గొన్నారు.

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ఖమ్మం,డిసెంబర్ 21 (వాయిస్ టుడే) ఖమ్మం స్థానిక 48వ డివిజన్ లోని ఎం బి గార్డెన్స్ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు అయినటువంటి బిషప్యం జాకోబ్ ఈ కార్యక్రమానికి సంబంధించిన సుమారు 500 మందికి ఒక్కొక్కరికి 3000 రూపాయలు చొప్పున నిత్యవసర సరుకులు దుస్తులను ఖమ్మం నగరంలోని పేద పాస్టర్లకు వీటిని ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మేయర్ నీరజ, డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు సమక్షంలో ఇవ్వటం జరిగింది తదనంతరము క్రైస్తవ సోదరి సోదరీమణులతో క్రిస్మస్ సంబరాలు నిర్వహించడం జరిగింది. అంతకుముందును కేకులు కట్ చేసి క్రిస్మస్ సోదరులకు అడ్వాన్సుగా కలెక్టర్ ముజామిల్ ఖాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు, ఎన్ ఎస్ టి పాల్ ఫాస్టర్స్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

22-12-2024
National Mathematics Day
NIKHIL BHARAT CONVENT H.S.
DIST : JAGTIAL

నిఖిల్ భరత్ కాన్వెంట్ హై-స్కూల్‌లో నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్

జగిత్యాల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి: జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై-స్కూల్ లో నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ,వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల సైంటిస్టుల ఇన్ స్పైర్ -2024

వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మకత

ఖమ్మం: డిసెంబర్ 21 (వాయిస్ టుడే) స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్ స్పైర్ 2024... చిన్నారుల మేధస్సును చాటి చెప్పింది. సృజనాత్మకతతో అణువు నుంచి అంతరిక్షం దాకా 200 పైగా ఎగ్జిబిట్స్ ఇన్స్పైర్లో ప్రదర్శించారు. అంతరిక్ష యానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారము, రవాణా రంగం, సౌర కుటుంబం, వాతావరణ మార్పులు, దేవాలయాలు, మానవ శారీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం, తదితర అంశాలలో విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్ స్పైర్ ఎక్స్ పోలో ముఖ్యంగా చిన్నారి లౌక్య కోల్ మైన్స్ ఎగ్జిబిట్ ను, అభయ్ కృష్ణ హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామ మందిరం ఎగ్జిబిట్ ను, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వ్యవస్థను, ఆద్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణీత వాయు కాలుష్యం ఎగ్జిబిట్ ను, దియా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్ అండ్ సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్ ఎగ్జిబిట్ ను, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయన్ష్ స్మార్ట్ విలేజెస్ ఎగ్జిబిట్స్ , ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ ప్రాజెక్టు,దిత్య శివన్య క్లైమేట్ చేంజ్ వ్యవస్థ ను ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ అందరినీ అబ్బురపరిచాయి, ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల నుండి మొదలుకొని ఐదో తరగతి విద్యార్థుల వరకు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ఇన్ స్పైర్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్ పోలు దోహదపడతాయన్నారు, ఈ ఎక్స్ పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేల ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం హర్షనీయమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక, వైజ్ఞానికా ఒలంపియాడ్ ,మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే ఇన్ స్పైర్ లతో, విద్యార్థులను నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మీ హక్కుల సాధనలో నేనుంటా..

ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటస్వామి

ఖమ్మం ,డిసెంబర్ 21 (వాయిస్ టుడే): కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక గౌరవం కోసం పోరాడుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ఉద్యమానికి బాసటగా నిలుస్తానని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఖమ్మం,నల్గొండ,వరంగల్ జిల్లాల టీఎస్ సీపీఎస్ ఈయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కొలిపాక వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఖమ్మం కలెక్టరేట్ ఆవరణలోని ధర్నా చౌక్ లో గడిచిన పది రోజులుగా జరుగుతున్న రిలే దీక్షల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉద్యమానికి సంఘీభావం తెలియజేశారు. ఒకే పనికి ఒకే వేతనం పొందడం ఉద్యోగి కనీస హక్కుని తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా శ్రమ దోపిడీకి గురవుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు..

ఏ ఆర్థిక, సామాజిక భద్రత నివ్వండి..

సమగ్ర శిక్ష అభియాన్ లో అనేక సంవత్సరాలుగా విధినిర్వహణలో ఉండి.... ప్రభుత్వ విధానాలను, పథకాలను క్షేత్రస్థాయిలో అమలుపరుస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రతను ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు.ఏ వ్యక్తి శ్రమ దోపిడీకి గురి కావడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకం కాదని ఆయన విన్నవించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు..

ఏ ఉద్యమానికి అండగా ఉంటా..

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి అండగా ఉంటానని.... ఉద్యమంలో భాగమై వారి ఆకాంక్షలు నెరవేరేవరకు పోరాడుతానని పిలుపునిచ్చారు. గడిచిన 10 రోజులుగా ఉద్యోగులు చేస్తున్న ధర్మ పోరాటాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన వాపోయారు. రెగ్యులరైజ్ చేయడం, టైం స్కేల్ ఇవ్వడం, అలవెన్స్ కేటాయించడం వంటి అనేక న్యాయమైన అంశాలను మాత్రమే ఉద్యోగులు కోరుకుంటున్నారని ఆ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార మార్గాలను చూపించాలని ఆయన ఆకాంక్షించారు..

మృతురాలి కుటుంబానికి రూ.10వేల వితరణ..

తిరుమలాయపాలెం మండలం మండల వనరుల కేంద్రంలో క్లర్క్ కం కంప్యూటర్ ఆపరేటర్ (సిసిఒ) గా విధి నిర్వహణలో ఉన్న శ్రీమతి పి.హైమావతి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయాన్ని తెలుసుకున్న వెంకటస్వామి బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు తక్షణ ఆర్థిక సాయంగా టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా శాఖ ద్వారా ఆమె కుటుంబ సభ్యులకు అందజేసారని జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ తెలిపారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు టీఎస్ సీపీఎస్ ఈయూ సిద్ధంగా ఉన్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల శ్రీనివాసరావు,సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసి జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సిసిఒ ల వింగ్ జిల్లా అధ్యక్షుడు వీరస్వామి, సీసీఒ మల్లికార్జున రావు, సి ఆర్ టి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రాలన్నింటికి చక్రవర్తి గణిత శాస్త్రం

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ఖమ్మం బ్యూరో , డిసెంబర్ 21 (వాయిస్ టుడే) భారత దేశ ప్రముఖ గణిత పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ పుట్టిన రోజు డిసెంబర్ 22 సందర్భంగా కొత్త గూడెం మున్సిపాలిటీ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఆగ్రా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ , శ్రీనివాస్ రామానుజన్ గణిత శాస్త్రం లో చేసిన సేవలను వివరించారు . మనిషి జీవితంలో ప్రతి అంశం గణితం తో ముడిపడి ఉంది అని అన్నారు. గణితం లో రాణిస్తే మీడియా అన్ని రంగాల్లో రాణించిడం సులువు అని , విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలి అని అన్నారు. విద్యార్థులు గణిత శాస్త్రం ఔన్నత్యాన్ని తెలియజేస్తూ చేసిన. ప్రసంగాలు , నృత్య ప్రదర్శనలు, నాటికలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా ఉపాధ్యాయులు నుసరత్, నీలా, ప్రసన్న, సరస్వతి, విజయ లక్ష్మి, అనితా, ఖాజా, సల్మా, లతీఫా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం
Not me But You
ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోనకల్
ఖమ్మం జిల్లా
DRUG ABUSE
& TRAFFICKING
Drugs
End
All
Dreams

విద్యార్థులు లక్ష్యం దిశగా దూసుకుపోవాలి

- పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 21 (వాయిస్ టుడే) విద్యార్థులు లక్ష్యం దిశగా దూసుకుపోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. శనివారం బోనకల్ జూనియర్ కళాశాలలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ లింగమనేని నళినిశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు 24 గంటలు పని చేయాలన్నారు. నిద్ర కూడా పనేనన్నారు. ఎపుడు, ఎక్కడ, ఎలా, ఏం చేయాలో తెలుసుకుని ప్రవర్తించాలన్నారు. ఆర్థిక కుబేరుడు అంబానీకైనా అప్పుల అప్పారావుకైనా రోజుకు 24 గంటలే ఉంటాయన్నారు. ఎంత డబ్బు వెచ్చించినా ఒక్క క్షణాన్ని కూడా ఎవరూ కొనలేరన్నారు. రోజులో లక్ష్యాన్ని ఆటంకపరచే చెత్త పనులు మానేయడం, మంచి పనులలో నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మిగిలే సమయాన్ని సద్వినియోగం చెసుకోవడం ద్వారా కొత్త మంచి పనులు చేపట్టవచ్చని సూచించారు. ప్రతి రాయిలో ఓ శిల్పం ఉన్నట్లే ప్రతి మనిషిలో ఓ జీనియస్ దాగి ఉంటాడన్నారు. తనలోని జీనియస్ ను వెలికి తీయడం ద్వారా ప్రతి వ్యక్తి తనకు తాను మేలు చేసుకోవడంతో పాటు కుటుంబానికి, సమాజానికి, ప్రకృతికి మేలు చేసేలా నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల వాడకంను అరికట్టడంపై విద్యార్థులు ధైర్యంగా వ్యవహరించాలని బోనకల్ ఎస్.ఐ మధుబాబు కోరారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న కృషిని వివరించారు. కళాశాల విద్యార్థులు పావని తదితరులతో మాట్లాడించి డ్రగ్స్ నియంత్రణపై వారేం చేయాలో నేర్పించారు. విద్యార్థులు తమ కెరీర్ పై దృష్టి సారించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు ప్రేమ పేరుతో వంచనకు గురవుతున్న సంఘటనలను వివరించారు. విద్యార్థుల్లో నేరప్రవృత్తి అలవాటు కాకుండా సమాజంలో అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ కారుమూరు విజయ్ కుమార్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ బాధ్యులు ఉన్నం రామకృష్ణ, ఎఫర్ట్ ఆర్గనైజేషన్ బాధ్యులు ముత్తారపు కరుణ, అరుణ కుమారి, నర్సమ్మ, గురవమ్మ, రాణి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఖమ్మం, డిసెంబర్ 21 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని అర్బన్ కేజీబీవీ పాఠశాల ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత 11 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహిస్తున్నారని గత 11 రోజులుగా వీళ్ళు ఈ ధర్నాలు నిర్వహించడం వలన రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ లలో చదువుకునే విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారితో చర్చలు జరిపి వారు కోరుతున్న న్యాయమైన డిమాండ్లు వారిని రెగ్యులర్ చేయడం 18 ఏళ్లుగా తక్కువ జీతాలకు పని చేస్తున్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి జీతాలను కూడా పెంచాలని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్షంగా కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల వద్దకు వెళ్లి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా ఈ సమస్య పట్ల ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కేజీబీ పాఠశాలలో చదువుకుని ఎస్సీ, ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ త్రినాథ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 21 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఈ కార్యక్రమంలో భాగంగా 6, 11, 12 వార్డులలో ఇండ్ల సర్వే లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత – శ్రీధర్, 12వ వార్డు కౌన్సిల్ నెల్లి శ్రీలత – రమేష్, 6వ వార్డ్ కౌన్సిలర్ మాటూరి మధు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 21: కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బి ఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు ప్రెస్ మీటింగు పెట్టుకోవడం జరిగింది విషయం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వాక్యాలు ఉద్దేశించి మాట్లాడడం యావత్తు భారతదేశం ఓ ఇవాళ తలదించుకోవాల్సిన విషయం అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల ఉద్యమాన్ని ఉద్రిక్తత చేస్తామని హెచ్చరిస్తున్నాం పార్లమెంటులో అంబేద్కర్ గురించి మాట్లాడడం కాదు ఇదే కాకుండా దళితులను కూడా ఇది అవమానపరిచినట్టు కావున వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మా యొక్క డిమాండ్ కామారెడ్డి జిల్లా నుండి మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు.చిట్యాల సాయన్న అంబేద్కర్ సంఘ సభ్యులు.పి శివరాజ్ ఎమ్మార్పీఎస్ నాయకులు.కొత్తూరు గంగాధర్ అంజయ్య. రవి కే అశోక్.రాములు ఎంఆర్పిఎస్.కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం బాలమణి పాల్గొనడం జరిగింది.

మన బడిలో తెలంగాణ ఆహారోత్సవం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 21 2024 (వాయిస్ టుడే) : ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆహారోత్సవం లో పాల్గొన రండి అని పిల్లల తల్లితండ్రులను సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు ఆహ్వానించారు. అనంతరం మీరు పిల్లల కోసం చేసే వంటకాలు పది మందితో పంచుకునే అవకాశం ఇది అని ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. పిల్లలకు పోషక విలువలతో కూడిన ఒక వంటకాన్ని తయారుచేసి పాఠశాలకు తీసుకురండి అని ముందు రోజునే ప్రధానోపాధ్యాయురాలు సమాచారం అందజేశారు. అలాగే పిల్లలు తినే ఆహారంలో పౌష్టిక ఆహారం గురించి మాట్లాడండి తెలుసుకోండి అంటూ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో గల ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. ముందు రోజున విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల చేత పలు రకాల పౌష్టికాహారాన్ని పాఠశాలకు తీసుకురమ్మని తెలిపారు. ఈ పౌష్టికాహారంతో కూడిన పిండి పదార్థాలు, ఫలాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, విటమిన్ ఏ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, డ్రై ఫ్రూట్స్, విత్తనాలు, పాలు, పాల ఉత్పత్తులు, మాంసాహారం, కోడిగుడ్లు సమతుల్య ఆహారంతో కూడిన తిను పదార్థాల కోసం పిల్లల యొక్క తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ వాటిలో ఉండే పోషకాల కోసం పిల్లలకు తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం పలు రకాల వంటలు విద్యార్థుల తల్లిదండ్రులతో తెప్పించి వాటిలో ఉండే పౌష్టిక పదార్థాల కోసం పిల్లల తల్లిదండ్రులతో చర్చించారు. పౌష్టికాహారంతో కూడిన పదార్థాలు తినడం వల్ల పిల్లలలో ఎదుగుదలతో పాటు జ్ఞాపకశక్తి అధికంగా ఉండి పిల్లలు చురుకుగా తయారవుతారు అని తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జెరిపోతుల రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు %ఖ%. జ్యోతి, అంగన్వాడీ టీచర్ సాన పద్మ, ఆయా నరిగే శంకరమ్మ, తల్లిదండ్రులు లింగంపెల్లి లతిక రాజేష్, తోకల శ్యామల, తోటపల్లి సుజాత, కంపెల శ్వేత, సిద్ధం సత్యమ్మ, కుంటం బానక్క, ఏల్పుల మల్లు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం పురస్కరించుకొని వలస వెళుతున్న పౌరులందరి కోసం ఐక్యరాజ్య సమితి

డిసెంబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా (ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే) గా ప్రకటించింది. ఈమేరకు ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ (యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ) 31 ఏళ్ల క్రితం 18 డిసెంబర్ 1990 సంవత్సరంలో జరిగిన సమావేశంలో "అందరు వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ" గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ అన్నారు. రాజగౌడ్ అబుధాభిలో మాట్లాడుతూ........ ఉన్న ఊరిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లడం వలసలకు ఒక కారణం కాగా, అధిక వేతనాలు మరింత మెరుగైన జీవం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం మరొక కారణం.

పల్లెల నుండి పట్టణాలకు గాని, ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గాని వెళ్లడాన్ని అంతర్గత వలసలు అంటారు. ఒకదేశం నుండి మరొకదేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారు. ఎన్నారైలకు 'ప్రాగ్జీ' ఓటింగు (ప్రతినిధి ద్వారా, పరోక్ష పద్ధతిలో ఓటు వేయడం) లేదా ఆన్ లైన్ ఓటింగు సౌకర్యం కల్పించడానికి అని ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి. భారత విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాలలో పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షి%శీ%చాలి అని రాజాగౌడ్ అన్నారు, అదేవిధంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు ముంబయి లో ఏర్పాటు చేసిన విధంగా "విదేశ్ భవన్" ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి.తెలంగాణ ప్రభుత్వం 'ప్రవాసీ తెలంగాణ దివస్' ను అధికారికంగా నిర్వహించాలి అని రాజా గౌడ్, అని అన్నారు.. అదేవిధంగా కార్మికులు నిషేధించిన కొన్ని మందులను, అపరిచితులు ఇచ్చిన పార్సిల్లను వెంట తీసుకొని గల్ఫ్ కూ రావదు అని అన్నారు,లేబర్ కాంట్రాక్ట్ ప్రకారం వేతనం సౌకర్యాలు, కంపనీ వివరాలు పక్కగా తెలుసుకొని రావాలి,ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీ ద్వార గల్ఫ్ కు రావాలి అని రాజా గౌడ్ అన్నారు.

గల్ఫ్ కు కొత్తగా వచ్చిన కార్మికులకు పలు సూచనలు న్చేశారు. గల్ఫ్ దేశాలలో వాతావరణ మార్పులు వలస కార్మికుల ఆనారోగ్య సమస్యలు మరణాలు , వాతావరణ మార్పులు లింగ సమానత్వం,వలస కార్మికుల హక్కులు, గల్ఫ్ నుండి వాపస్ వచ్చిన కార్మికుల పునరావాసం పునరేకీకరణ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వాల పాత్ర అనే అంశంపై ఈ సమావేశాల్లో రాజా గౌడ ప్రసంగించరు. గల్ఫ్ దేశాల్లో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కుంటున్న అనేక సమస్యలను రాజా గౌడ్ దృష్టికి కార్మికులు తీసుకెళ్లరు. ఈ కార్యక్రమాల్లో సాయి, రమేశ్ ,రాజు ,ప్రశతు,కిరణ్, ప్రమోదు,ప్రభాకర్ రెడ్డి, మనోజ్, గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

అనుభవం ఉన్న వారిని రాత పరీక్ష రాయమనడం సిగ్గుచేటు

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 21: 23 సంవత్సరాల అనుభవమున్న కాంటాక్ట్ ఏఎన్ఎంలను ప్రస్తుతం పరీక్ష రాసిన తర్వాతనే రెగ్యులర్ చేస్తామని చెప్పడం సిగ్గుచేటని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండా తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని కాంటాక్ట్ ఏఎన్ఎంలు మున్సిపల్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈ ఉద్యోగంలో చేరే సమయంలోనే పరీక్షలు రాసే ఉద్యోగంలో చేరడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాము ఎన్నోసార్లు తమను రెగ్యులర్ చేయాలని కోరిన ఆ ప్రభుత్వం చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము రెగ్యులర్ అవుతామని ఎన్నో కలలకు కన్నామని ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ మాదిరిగానే వ్యవరిస్తుందన్నారు. ఏ పనిలోనైనా అనుభవం ముఖ్యమన్నారు. కామకు ప్రాక్టికల్ నాలెడ్జి ఉందని దాని ఆధారంగానే తమను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఏదో కారణం చెప్పి తమను ఈ ప్రభుత్వం తొలగించాలని చూస్తుందని, తమను రెగ్యులరైజ్ చేసే వరకు తాము ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు కొత్త నరసింహులు, ఆశా వర్కర్లు దీవెన, కవిత, అర్సియా, సంధ్యారాణి, స్వరూప, రేణుక, జోష్ణ దేవి, మౌనిక, విజయ, గంగమని, ఫ్లొరెన్స్, బాలబాయి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

రక్త దానంతో మరొకరికి ప్రాణదానం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 21: శనివారం కలెక్టరేట్ లోని జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదానం తో మరొకరికి అత్యవసర సమయంలో ప్రాణదానం చేసిన వారమవుతామనీ అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ లో రక్తాన్ని నిలువ చేయడం జరుగుతుందని, అత్యవసర సమయంలో వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయశాఖ ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొంటున్నారని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తెలిపారు. సుమారు 60 యూనిట్ల రక్తం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, టీ.ఎన్.జి. ఒ.అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ, పలుశాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకరావాలి: జిల్లా కలెక్టర్

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 21: సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఎం. కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 16 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించడం జరిగాయని, 8000 మంది క్రీడాకారులు గ్రామ స్థాయిల్లో 13 ఈవెంట్లలో పాల్గొన్నారని, ఒకవేయి మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ రివెంట్లలో విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు క్రుంగిపోకుండా మరోమారు క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలని అన్నారు. కష్టపడి చదవాలని ఏదో ఒక ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని అన్నారు. మత్తు పానీయాలకు, డ్రగ్స్ బారిన పడకూడదని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ,గ్రంథాలయాల్లో చదువుకొని 245 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండే గ్రంథాలయాల్లో చదవాలని సూచించారు. సెల్ ఫోన్ ల బారిన పడకూడదని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, హార్డ్ వర్క్ చేయడం ద్వారా రాష్ట్ర స్థాయి పోటీల్లో అవకాశం వచ్చిందని, మరింత కృషిచేసి రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని అన్నారు. అనంతరం విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

16వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 21 2024 (వాయిస్ టుడే) : ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు 16వ వార్డు కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వైష్ణవి, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు రేగుంట రాజలింగు, సబ్బని రాజనర్సు, వార్డు సభ్యులు పోడిసెట్టి ప్రభాకర్, మనోహర్, భాస్కర్, గంధం రాజేందర్, యాదన్న బలరాం తదితరులు పాల్గొన్నారు.

స్వంత ఖర్చులతో బోర్వెల్ వేయించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 21 2024: (వాయిస్ టుడే) : బెల్లంపల్లి మున్సిపాలిటీ లోని 25 వార్డు అంబేద్కర్ రడగంబాల బస్తి లో ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బంది పడుతుండగా ఎమ్మెల్యే గడ్డం.వినోద్ వెంకటస్వామి తన స్వంత ఖర్చులతో బోర్వెల్ వేపించడం జరిగింది. ఈ కార్యమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచర్ల మల్లయ్య, 25వ వార్డు కౌన్సిలర్ తుంగపెల్లి సుజాత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ రాజు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు. నూతన బోర్వెల్ వేపించినందుకు ఎమ్మెల్యే కి బస్తీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల సంక్షేమంపై దృష్టి లేకపోవడం స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం

ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్

చేవెళ్ల..డిసెంబర్ 21(వాయిస్ టుడే) చేవెళ్ల మండల కేంద్రంలోని, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ కు చెందిన బస్సు చనువల్లి గ్రామంలో ప్రమాదానికి గురైంది. సిల్వర్ డెల్ స్కూల్ వరుస బస్సు ప్రమాదాలపై చేవెళ్ల ఆర్టిఓ కి, చేవెళ్ల ఎంఈఓ కి ఫిర్యాదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో లైసెన్సులు లేక, అనుభవం లేని డ్రైవర్ల వలన వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే సంబంధిత అధికారులు స్కూల్ పరిశీలించి, స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు లేకపోయినప్పటికీ, ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో వేల రూపాయల ఫీజులు దండుకుంటూ, విద్యార్థుల సంక్షేమంపై దృష్టి లేకపోవడం సరైంది కాదన్నారు.ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ పాల్గొన్నారు.

ముక్కోటి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలి

ఆర్డీవో దామోదర్

భద్రాచలం, డిసెంబర్ 21 (వాయిస్ టు డే): శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించిన ప్రకారము అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.

శనివారం నాడు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా జనవరి ఆరవ తేదీ నాటికి పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు ఆర్డీవో పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు.

ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో తాసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఐ ఎన్ డి పి ఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరఫున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరఫున పర్ణశాల మరియు భద్రాచలంలో మొబైల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. ఎవరైనా భక్తులు గుండెపోటుకు గురైతే సిపిఆర్ ద్వారా శ్వాస అందించడానికి పోలీస్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి ఈ నెల 27న ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డిఎంహెచ్ఓ కు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరుచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందున భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడపత్రికలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చని, భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలోని బొజ్జగుప్ప, నారాయణపేట గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం పనులు జరుగుతున్నందున అందరం సమన్వయంతో కలిసి పని చేసి భక్తులు పర్యాటక స్థలాలకు వెళ్లే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎస్పి రవీందర్ రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఈ నెల 23న కామారెడ్డిలో ఉద్యోగ మేళా

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 21: కామారెడ్డి పట్టణంలో తెలంగాణ అకాడమీ స్కిల్ ఎకనాలెడ్జ్ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల ఛైర్మన్ గురువేందర్ రెడ్డి శనివారం తెలిపారు. పలు కంపెనీలు 3 వందల అర్హులైన అభ్యర్థులు తీసుకోనున్నట్లు చెప్పారు. జాబ్ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్న హొటల్ పై పోలీసుల దాడి

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 21: కామారెడ్డి పట్టణంలో అనుమతులు లేకుండా మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్న ఓ హొటల్ పై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. పట్టణంలోని విజయ దుర్గ భవాని హొటల్ లో మద్యం సిట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కడైనా ఈవెంట్స్ నిర్వహించినప్పుడు ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ఈవెంట్లలో, హొటళ్లలో అనుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలి

మున్సిపల్ కమిషనర్ మోహన్

జగిత్యాల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి: మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మెట్పల్లిలోని చర్చిలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరివేక్షించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... వచ్చే క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని ముందస్తుగా అన్ని చర్చిలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. క్రిస్మస్ పండుగ రోజు మెట్పల్లి లోని అన్ని చర్చిలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,నిజాం, నరసయ్య,అశోక్,నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

C.S.I EPIPHANY CHURCH
METPALLY PASTORATE

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో 6వ రోజు ధనుర్మాస ఉత్సవాలు..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం లో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా ఈరోజు 6వ రోజు. పుళ్ళుం శిలంబిన కాణ్ .ఉళ్ళం పుగుందు కుళిర్ందేలోరెంబావాయ్ భగవద్ కైంకర్యం లో అప్పుడే ప్రవేశించిన సౌందర్యవతి ఆయన గోపాంగనను మిత్ర సమూహములోకి చేర్చుకున్నారు. పక్షులకు ఉండబడే కాల జ్ఞానం తూచా తప్పకుండ పాటిస్తాయి అలానే మనము కూడా ఈ కాలాన్ని వృధా చేయక మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. శకటాసుర సంహారం, పూతనా సంహారాన్ని ఈ పాశురం లో వర్ణించారు.

పెద్దాపూర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి

జగిత్యాల జిల్లా మెట్పల్లి వాయిస్ టుడే ప్రతినిధి: ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ డి నాగేశ్వరరావు మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను జగిత్యాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ,జిల్లా జడ్జి గారి తో పాటు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. విద్యార్థులకు టాయిలెట్స్ మరియు హాస్టల్ వసతిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి,ఉపాధ్యక్షుడు రాంబాబు,సెక్రెటరీ వేణు,ఏజీపీ ఆఫీస్ న్యాయవాదులు వెంకట నరసయ్య,వడ్డేపల్లి శ్రీనివాస్, రాంభూపాల్,ప్రవీణ్,మహేష్,శేషు,సత్యం,గోపి తదితరులు పాల్గొన్నారు.

దివ్య విమాన గోపురం బంగారు తాపడము కోసం లక్ష రూపాయల విరాళం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురం తాపదము కోసం అగ్గనూరు శివరామ కృష్ణ గౌడ్, దంపతులు స్వప్న ఎన్ ఆర్ ఐ భాస్కర్ రావు లక్ష రూపాయల చెక్కును విరాళంగా ఆలయ ఈఓ భాస్కరరావు కు అందజేశారు.

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి జి భగవంత్ రాజ్

చేవెళ్ల...డిసెంబర్ 21(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యు టిఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 28, 29, 30 నల్లగొండ పట్టణంలో నిర్వహించనుంది.రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను శంకర్ పల్లి ఇంచార్జ్ ఎంపీడీవో బి,గిరిరాజ్ ఆవిష్కరించారు. ఈ మహాసభలను జయప్రదం చేయడానికి మండలంలో ఉన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, భగవంత్ రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటి ఎఫ్ మండల అధ్యక్షులు ఉదయశ్రీ , ప్రధాన కార్యదర్శి గుణవంత్, కోశాధికారి శివకుమార్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ శ్రీనివాస్ మరియు మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తికి 10 సంవత్సరాలు కఠిన కరాగర శిక్ష

చేవెళ్ల...డిసెంబర్ 21(వాయిస్ టుడే) మద్యం మత్తులో వాహనం నడిపి ఒక మహిళ ప్రాణానికి కారమైన వ్యక్తికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000 జరిమానా విధించారు. 2021 లో చేవెళ్ల మండలం కందవాడ గ్రామస్తుడైన రవి,తన భార్య (లక్ష్మి)అనారోగ్యంతో ఉన్న లక్ష్మిని చికిత్స కొరకు శంకర్ పల్లి లో ఆసుపత్రికి చూయించుకొని తిరుగు ప్రయాణంలో చేవెళ్ల వైపు వెళ్తుండగా, నిందితుడు నవపేట్ మండలం మాదారం గ్రామస్తుడైన అనిల్ కుమార్ మద్యం మత్తులో వాహనం ఆజాగ్రత్తగా నడపడంపుకుంటూ ఆసుపత్రి నుంచి తిరిగి వెళుతున్న రవి ద్విచక్ర వాహనంకు, రామంతపురం శివారులో తన యొక్క ద్విచక్ర వాహనం ను అతివేగంగా యాక్సిడెంట్ చేయగా రవి యొక్క భార్య అక్కడికక్కడే మృతి చెందింది. కేసు విచారణ అనంతరం ఎల్బీనగర్ 9వ జిల్లా సెక్షన్ కోర్టు జడ్జ్ హరీష, నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కరాగార శిక్ష ,పదివేల రూపాయలు జరిమాన విధించారు.ఈ కేసు విచారణ మరియు దర్యాప్తులో భాగంగా పనిచేసిన సిబ్బందిని అభినందిస్తూ వారికి రివార్డు ప్రకటించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం మత్తులో వాహనం నడిపి ఇతరులుకు ప్రాణహాని కలిగించినచో చటప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని శంకర్ పల్లి సిఐ, శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

"లిటిల్ ఫ్లవర్స్" లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విద్యార్థులచే గణిత ప్రదర్శన

భద్రాచలం, డిసెంబర్21 (వాయిస్ టు డే) గణిత పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం అని గుర్తు చేశారు. 20 వ. శతాబ్దంలోని గణిత పితామహులలో శ్రీనివాస రామానుజం ఒకరు అని వారు కొనియాడారు. అటువంటి గణిత మేధావి జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శన ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మహనీయుల జయంతుల సందర్భంగా విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మొదటినుండి మేధావుల, ప్రముఖుల జయంతులు, వర్ధంతిల సందర్భంగా వ్యాసరచన, క్రీడా, సాంస్కృతిక, కళా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. తద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. స్టేజి ఫియర్ వంటి మౌలిక సమస్యలు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన ఈ గణిత ప్రదర్శనను నన్నపనేని మోహన్ హై స్కూల్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సి. హెచ్. బాబురావు, విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలంతా సౌభ్రాతృత్వంతో మెలగాలి

టిఎన్ జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ

భద్రాచలం, డిసెంబర్ 21 (వాయిస్ టు డే) ప్రజలంతా సౌభ్రాతృత్వం తో మెలగాలని టిఎన్ జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ అన్నారు. భద్రాచలం లోని నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ లో శనివారం సెమీ క్రిస్టమస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, టిఎన్జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, అన్ని మతాలను సర్వ సమాన సౌభ్రతత్వంతోని అటు ప్రజలు, ఇటు ఉద్యోగస్తులు మెసులుకోవాలని తెలుపుతూ... క్రిస్టమస్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు సాధిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ భిన్నత్వంలొ ఎకత్వం అనేది భారతదేశానికి మూలతత్వం అని, దాన్ని భారతీయ పౌరులుగా అందరూ అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి, గాంధీ, పాపారావు, శ్రీనివాస్, వెంకట నరసయ్య, మల్లికార్జున్, ప్రసాద్, శ్రీదేవి, లక్ష్మి , చంద్రలేఖ నిఖిత, శాంత, విజయ్ కుమారి పాల్గొన్నారు.

రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

ఈనెల 17న భాగ్యనగరంలో మొదలైన పాదయాత్ర 30వ తారీకు అయోధ్య చేరుకుంటుంది

కోరుట్ల వాయిస్ టుడే ప్రతినిధి : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పెద్దలు జువ్వాడి నర్సింగరావు... రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర భాగ్యనగరం నుండి ఈ నెల 17వ తారీఖున ప్రారంభమైంది ఈనెల 30వ తారీకు వరకు అయోధ్య చేరుకుంటుంది. ఇట్టి కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం చేపడుతున్నారా సందర్భంలో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామనామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్ర ను ముందుకు కొనసాగించారు.

అలాగే ఈకార్యక్రమంలో 40 మంది స్వాములు శ్రీరామ దీక్ష తీసుకొని స్వర్ణ పాదుకలయాత్ర లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం నంగి దేవేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన లాంగర్ హౌస్ నుండి భాగ్యనగరంలో మొదలయి ఈ నెల 30 వరకు అయోధ్య లో ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,మెట్టుపల్లి మాజీ ఉప సర్పంచ్ జెట్టి లింగం,మెట్టుపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి,కోరుట్ల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఇబ్రహీంపట్నం మాజీ వైస్ ఎంపీపీ జంగా ద్యావతి,స్వామి చౌలమాద్ది మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, వెల్లుల్ల సంజీవ్ రెడ్డి,ఆత్మకూర్ దిలీప్,ఖానాపూర్ వెంకన్న,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 21: సింగరేణి సంస్థ కు జాతీయస్థాయి లో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్ సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్ సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ ఇ అండ్ ఎం. డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్ ఎండి ఎన్ ఎన్ బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్ ను మరింతగా పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు కూడా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

సింగరేణి దినోత్సవ వేడుకలు

సింగరెణీయులు,వారి కుటుంబ సభ్యులు పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరుపాల్గొని ఆనందించండి

జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.శ్రీనివాస రావు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 21: దక్షిణభారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 136 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, హాజరైతారని, ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికను శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.శ్రీనివాస రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డీజీఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎం జి.కె.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు ఎంసీ పోస్నెట్, సేవా కో–ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 21 మేడిపల్లి : తెలంగాణ ఆహారోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది,విద్యార్థులు తయారుచేసిన వివిధ రకములైన పౌష్టిక ఆహార పదార్థాములను ప్రదర్శించారు. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిధిగా స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వధించి, ప్రోత్సహించారు, ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రవీందర్ చారి, శివ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలోని సాంఘీక,సంక్షేమ బాలురా ఆశ్రమ పాఠశాల కళాశాలను తనిఖీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

తరగతి గదులను,హాస్టల్ గదులను వంటశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 21: శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్దగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సెమి క్రిస్మస్
IDOC ఉద్యోగుల

ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 21: ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు హుస్నాబాద్ కన్వీనర్‌ను పరామర్శించిన కేడం లింగమూర్తి

వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం) డిసెంబర్ 21:గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు కన్వీనర్ కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకూరెళ్ల గ్రామానికి చెందిన గాజుల వెంకటేశ్వర్లు వారి స్వగృహంలో పరామర్శించిన సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కెడం లింగమూర్తి మరియు సీనియర్ అడ్వకేట్ కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ మరియు ఐలేని శ్రీనివాస్ రెడ్డి లు గాజులవెంకటేశ్వర్లు ను పరామర్శించి సానుభూతి తెలియజేశారుద.

భాష్యం విద్యాసంస్థల 14వ వార్షికోత్సవాలు

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 21 మేడిపల్లి : ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్. పిర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని భాష్యం విద్యా సంస్థల 14వ వార్షిక దినోత్సవ వేడుకలలో మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం పట్టుదల క్రమశిక్షణతో చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని చదివితే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చని, ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యం గల విద్యను అభ్యసించి తమకుతాము భవిష్యత్ కార్యచరణను రూపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు, పురస్కార ప్రదానోత్సవం మరియు విద్యార్థుల ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. మేయర్ అమర్ సింగ్ విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, భాష్యం విద్యా సంస్థల ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, Dr. శ్రీజ రెడ్డి, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఆహారోత్సవంపై అవగాహన సదస్సు

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)డిసెంబర్ 21: ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ఆహారోత్సవం పేరిట విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కార్యక్రమాలు నిర్వహిం చాలని, విద్యాశాఖ ఆదేశించింది, విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతినెల మూడవ శనివారం అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో ఈ కార్యక్ర మాలు నిర్వహించాలని సూచిస్తూ.. అందుకు మార్గదర్శకాలు కూడ విడుదల చేసింది, రాష్ట్ర ప్రభుత్వం.ఇందులో భాగంగా సిద్దిపేట్ జిల్లా కోహెడ మండల బస్వాపూర్ గ్రామంలోని ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవం పేరిట విద్యార్థుల ఆహార అలవాట్లపై పాఠశాల మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య , ఆహారం వాటి విలువలపై కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన వంటకాలను తోటి విద్యార్థులతో పంచు కునేలా వంటకాలతో పాటు వివిధ రకాల పండ్లను పాఠశాలకు తీసుకు రావాలని ఆయన సూచించారు.విద్యార్థి దశలో పిల్లలకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని, అలాగే పండ్లు కూరగా యల్లో ఉండే పోషకాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.అంతేగాక తల్లిదండ్రులు తీసుకువచ్చిన ఆహారము వాటి ప్రత్యేకతలు వాటిని తయారు చేసే విధానం అందులోని పోషక విలువల ను క్షుణంగా వివరించారు. తల్లిదండ్రులు తమ ఇంటి వద్ద సాధ్యమైనంత వరకు పండ్ల, తోపాటు కూరగాయ లు, ఆకుకూరల మొక్కలు నాటాలని, మందులేని కూరగాయలను పిల్లలు తినడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకరయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి రాధిక ఉపాధ్యాయులు ధర్మయ్య, రాజిరెడ్డి మరియు ధనలక్ష్మి సందీప విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఎం భద్రాద్రి జిల్లా కార్యదర్శిగా మచ్చా వెంకటేశ్వర్లు ఎన్నిక

భద్రాచలం, డిసెంబర్ 21 (వాయిస్ టుడే): భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యదర్శి గా మచ్చా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు ఇల్లందు లో సీపీఎం భద్రాద్రి జిల్లా మూడవ మహాసభలు జయప్రదం గా జరిగాయి. ఈ మహాసభలో మచ్చా వెంకటేశ్వర్లు ను జిల్లా కార్యదర్శి గా ప్రతినిధులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. మచ్చా వెంకటేశ్వర్లు తో పాటు - 11 మంది కార్యదర్శి వర్గ సభ్యులు గా , మొత్తం 24 మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా మచ్చా వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులుగా అన్నవరపు కనకయ్య, ఎజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, కె.బ్రహ్మాచారి, యం.జ్యోతి, కారం పుల్లయ్య, యం.బి నర్సారెడ్డి, లిక్కిబాలరాజు, రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారయణ ఎన్నికయ్యారు. చర్ల మండలంకు చెందిన మచ్చా వెంకటేశ్వర్లు నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి సీపీఎం ప్రజా ఉద్యమాల్లో వివిధ బాధ్యతల్లో పనిచేస్తూ అంచలంచలు గా ఎదిగారు. ప్రస్తుతం సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు గా ఉన్న మచ్చా వేంకటేశ్వర్లు పార్టీ పట్ల నిబద్ధత, అంకిత భావం ఉన్న కార్యకర్త గా పేరుంది. ఏకగ్రీవంగా ఎంచుకుంది.

1987 జనవరిలో ఎస్ఎఫ్ఐ కార్యకర్త గా మచ్చా ఉద్యమ ప్రారంభమైంది. జరిగింది. 1991 లో సీపీఎం పార్టీ సభ్యునిగా చేరారు. 1990 నుండి 1997 వరకు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గా, 1998 లో డివైఎఫ్ఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు. 2005 నుండి 2006 వరకు సీపీఎం చర్ల మండల కార్యదర్శిగా భాద్యతలు నిర్వహించారు. 2006 వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2008 నుండి 2010 ఫిబ్రవరి వరకు సీపీఎం భద్రాచలం డివిజన్ కార్యదర్శి గా ఉన్నారు. 2012 సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. మహాసభ లో పలు ప్రజా సమస్యల పై తీర్మానాలు చేశారు. భవిష్యత్ లో జిల్లా వ్యాప్తం గా సీపీఎం విస్తరణకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా లో గిరిజనులు, దళితులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని మచ్చా వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. నూతన కార్యవర్గం అంతా సమిష్టి గా సమన్వయం తో ప్రజా సమస్యపై ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన చెప్పారు.